

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 5, డిసెంబర్, 2022 16 పేజీలు



## టీం వర్క్‌తో ముందుకు వెళ్దాం



వరంగల్ పోలీసు కమిషనర్ ఏ.వి. రంగనాథ్

16లో..

## పంచాయితీ రాజ్ శాఖలో
# అవినీతి అధికారి



2 లో..

వరంగల్, ప్రభాతవార్త, ప్రతినిధి: పంచాయితీరాజ్ శాఖలో ప్రతి పనికి ఓ రేటు చొప్పన వసూళ్లకు పాల్పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల కోసం చేపట్టిన పనులకు బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారు. అప్పులు తెచ్చి పనులు చేస్తే బిల్లులు ఇవ్వడానికి డీఈ, ఏఈలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు కాంట్రాక్టర్లు వాపోయారు.

- ప్రతి పనికి ఒకరేటు
- అప్పులు తెచ్చి కమీషన్లు ఇస్తున్న కాంట్రాక్టర్లు
- అన్నీ తానై వేధిస్తున్న డీఈ
- ఆన్‌లైన్ పేమెంట్స్ చేయించుకుంటున్న వైనం
- చర్యలు తీసుకోవాలని కాంట్రాక్టర్ల వేడుకోలు
- గ్రామాల్లో పనులు చేయకపోతే ఇబ్బందులు

## ఈ తిప్పలు
# తప్పేదెన్నడు!

గూడూరు, ప్రభాతవార్త జాతీయ రహదారి నిర్మాణంలో నిర్లక్ష్యం రాజ్యమేలుతున్నది. అర్థాంతరంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయిన క్రమంలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మూడేళ్లుగా కొన'సాగు'తున్న పనులు ఇప్పట్లో పూర్తయే పరిస్థితి కానరాని తీరు ఒకవైపు ఉంటే మరోవైపు అసంపూర్తి పనులతో ప్రజలు నానా ఇబ్బందులు పడక తప్పడం లేదు. మహబూబాబాద్ మండలం కంబాలపల్లి నుండి మండలంలోని భూపతిపేట వరకు చేపట్టిన ఎన్‌హెచ్-365 పనులు గత కొన్ని మాసాలుగా నిలిచిపోయాయి.

- జాతీయరహదారిపై నిర్లక్ష్యం
- అడ్డంకిగా కంకర రోడ్డు
- చోటు చేసుకుంటున్న ప్రమాదాలు



2 లో..

## అంగన్వాడీలో
# మాయాజాలం

- ఆ అధికారికి చేతివాటం
- ఇస్తే చాలు విధులకు పోనక్కర్లేదు
- సిబ్బందికి నెలవారి వేతనాలు మంజూరు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త: ప్రభుత్వం గర్భిణీ, బాలింత, చిన్నపిల్లలకు ప్రతి నెల అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశ్యంతో బియ్యం, పప్పు, ఆకు కూరలు, గుడ్లు, ఇతర వంట సామాగ్రిని సరఫరా చేస్తుంది.




16లో..

# జిల్లాలో హై ఎలర్ట్!



- అంతట మోహరించిన స్పెషల్ బలగాలు
- గోదావరి దాటకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత
- ఏజెన్సీ అంతటా పెంచిన నిఘా
- పిఎల్‌జీఏ వారోత్సవాలకు ఆదిలోనే అడ్డుకట్ట వేసిన పోలీసులు
- గొత్తికోయ గూడెంలపై గట్టి నిఘా ఏర్పాటు

తాడ్వాయి, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా అంతటా హై అలర్ట్ ప్రకటించారు. పిఎల్‌జీఏ వారోత్సవాలను తిప్పికొట్టేందుకు పోలీసు బలగాలు అప్రమత్తం అయ్యారు.

2 లో..

# పంచాయితీ రాజ్ శాఖలో అవినీతి అధికారి

గ్రామాభివృద్ధి కోసం స్మశానవాటికలు, డంపింగ్ యార్డులు, సిసి రోడ్డు తదితర పనులు చేయడానికి సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. పనులు జాప్యమైతే అధికారులు సస్పెన్షన్ చర్యలు తీసుకుంటున్నారు. దీంతో పలు గ్రామాల సర్పంచులు అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశారు. వీటి బిల్లుల కోసం సంబంధిత అధికారుల చుట్టూ ఎన్ని రోజులు తిరిగినా కొర్రీలు పెడుతున్నారు. పంచాయితీ రాజ్ శాఖ డీఈలు, ఏఈలు పర్సంటేజీల కోసం ఇబ్బందులు పెడుతున్న పలువురు గుత్తేదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ప్రనికి ఒక రేటు చొప్పున వసూలు చేస్తున్నట్లు కొందరు సర్పంచులు తెలిపారు.

### వసూళ్ల కోసం ప్రైవేట్ వ్యక్తి

కాంట్రాక్టర్ల దగ్గర నుండి పర్సంటేజీలు వసూళ్ల కోసం ఓ ప్రైవేట్ వ్యక్తిని వర్క్ ఇన్స్పెక్టర్‌గా నియమించుకున్నారు. తన వసూళ్లను ఆయన చేత చేయిస్తున్నట్లు సమాచారం. ప్రతి ఎంబి రికార్డు కాగానే ప్రైవేట్ వ్యక్తి పంపి పర్సంటేజి మాట్లాడుతున్నారు. అడిగినంత ఇవ్వకపోతే రోజుల తరబడి తిరగాల్సి వస్తుందని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు తెలిపారు. గ్రామ పంచాయితీల్లో నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని మరోవైపు అభివృద్ధి పనుల కోసం అధికారుల నుండి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సర్పంచులు తెలిపారు. తప్పని పరిస్థితులలో అధిక వడ్డీకి అప్పు తెచ్చి పనులు పూర్తి చేస్తే బిల్లు చెల్లింపులో మరోసారి అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అడిగినంత సొమ్ము ఇస్తేనే ఫైళ్లు ముందుకు కదులుతుంది. లేకపోతే అంతే అన్నట్లు వర్క్ ఇన్స్పెక్టర్లు చెప్పడంతో ఏం చేయాలో తోచని పరిస్థితులలో సర్పచులు ఉన్నట్లు సమాచారం ఫోన్‌పే, గూగుల్ పేలో నగదు పంపించాలని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు సర్పంచులు తెలిపారు. లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తునారు.

### అన్నీ తానై...

నర్సంపేట నియోజకవర్గంలోని పంచాయితీ డీఈ, ఏఈ పనులు కూడీ పర్యవేక్షిస్తున్నారు. అన్నీ తానై ఫైళ్లపై ఆధిపత్యం చెలాయిస్తున్నారు. పారదర్శకంగా బిల్లులు చేయాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి వేధిస్తున్నారు. ఇప్పటికే లక్షల రూపాయల్లో వసూలు చేసినట్లు సమాచారం ప్రతి పనికి ఓ పర్సంటేజీ చొప్పున తీసుకుంటున్నారు. అధికారుల వేధింపులు, ఇంజనీర్ల ఇబ్బందులు తట్టుకోలేక అప్పుల కోసం ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి వేధనలకు గురి చేస్తున్న పంచాయితీ శాఖ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచులు, ఎంపీటీసీలు, కాంట్రాక్టర్లు కోరుతున్నారు.

# ఈ తిప్పలు తప్పేదెన్నడు!

(మొదటి పేజీ తరువాయి..)

ఈ మార్గంలోని గ్రామాలకు నిరి ్మంచాల్సిన అప్రోచ్‌రోడ్లు, మండల కేంద్రంలో ఇంకా చేయాల్సిన పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. అదేవిధంగా హైటెన్షన్ విద్యుత్ సరఫరా లైన్ క్రింద ఉన్న రోడ్డు నిరా ్మణం కూడా నెలల తరబడిగా ముందుకు సాగడం లేదు. మండలలోని బొద్దుగొండ సమీపంలో ఈ పరిస్థితి నెలకొని ఉంది. విద్యుత్‌లైన్ క్రింద నిర్మాణం కొరకు సంబంధితశాఖ నుండి అనుమతులు పొందే పేరుతో రోడ్డు నిర్మాణం నిలపివేయగా ఆ ప్రాంతం కంకర రోడ్డుకే పరిమితమై ఉంది. దాదాపు వంద మీటర్ల నిడివితో ఉన్న ఈ కంకర రోడ్డు ఈ మార్గంలో వెళ్లే వాహనదారులకు ఇబ్బందికరంగా తయారైంది. ఇది హన్మకొండ-భద్రాచలం మధ ్య ఉన్న ప్రధానరోడ్డు కావడం వల్ల ఈరోడ్డుపై ప్రతి నిత్యం వందల సంఖ్యలో వివిధ రకాల వాహనాల రాకపోకలు ఉంటాయి. ఆర్టీసి బస్సులతో పాటు హెవీలోడ్ కాంటైనర్ల వరకు ఈ రోడ్డుపై వెళుతుంటాయి. జాతీయ రహదారి మధ్యలో గోతులమయంగా ఉన్న కంకరోడ్డు తీవ్ర అంతరాయంగా ఉంది. అటువైపు నుండి, ఇటు వైపు నుండి వేగంగా వచ్చే వాహనాలు దగ్గరికి వచే ్చంత వరకు వాహనదారులు ఈ కంకర రోడ్డును గుర్తించలేని పరిస్థ ్థితి ఉంది. ఈ క్రమంలో పలు సందర్భాల్లో ఈ మార్గంలో వెళ్లే కార్లు ప్రమాదానికి గురయ్యాయి. కంకరరోడ్డు వరకు రాగనే సడన్‌బ్రేక్‌లు వేస్తుండడంతో కార్లు పక్కనున్న పొలాల్లోకి దూసుకుపోయి ఫల్టీలు కొట్టిన సందర్భాలు ఉన్నాయి. రాత్రి వేళల్లో ఇక్కడ పరిస్థితి మరీ అధ్వాన్నమనే చెప్పవచ్చు. ఇంత జరుగుతున్నా ఈరోడ్డుపై తారు వేసి ప్రమాదాలను నివారించే దిశగా ఎన్‌హెచ్ అధికారులు, కాంట్రాక్టర్లు దృష్టి సారించకపోవడం విచారకరం. ఈ నిర్లక్ష్యం వల్ల ముందు ముందు ఇంకెన్ని ప్రమాదాలు చూడాల్సి వస్తుందోనని మండల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్‌హెచ్ పనులు ప్రారంభమైన తొలిరోజుల్లో కాంట్రాక్ట్ కంపెనీ వారు యేడాది పాటు తమ క్యాంపును ఇక్కడే కొనసాగించినప్పటికీ ఇక్కడ మిగిలి ఉన్న వంద మీటర్ల రోడ్డును పూర్తి చేయకపోవడం గమనార్హం! ప్రస్తుతం రోడ్డుకు అడ్డంగా ఉన్న హైటెన్షన్ లైన్‌ను మరింత ఎత్తు లేపేందుకు శాఖాపరంగా అవసరమైన అన్ని ఫార్మాలిటీలు పూర్తయినప్పటికీ కాంట్రాక్టర్ జాప్యం కారణంగానే పనులు ముందుకు సాగడంలేదని చెపుతున్న ఎన్‌హెచ్ అధికారులు తమ నిస్సహాయతను వ్యక ్తం చేస్తున్నారు. ఎన్‌హెచ్ నిర్మాణంలో చోటు చేసుకుంటున్న జాప్యంపై అటు ప్రజాప్రతినిధులు, ఇటు అధికారులు ఏమాత్రం పట్టింపులేని ధోరణిని ప్రదర్శిస్తున్న కారణంగానే ఇంకా ఎక్కడిపనులు అక్కడే నిలిచిపోతున్నాయని, నిర్లక్ష్యం రాజ్యమేలుతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బొద్దుగొండ సమీపంలో అంతరాయంగా ఉన్న కంకరరోడ్డుపై బిటి వేసి వాహనదారుల ఆసౌకర్యాన్ని తొలిగించే దిశగా వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లాలో హై ఎలర్ట్ ....!!

(మొదటి పేజీ తరువాయి..)

ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు మొహరించారు. గోదావరి నది తీరం దాటకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేశారు. స్పెషల్ బలగాలు మొహరించారు. సరిహద్దు గ్రామాల్లోనే ఏదో ఒక సంఘటనకు పాల్పడే అవకాశం ఉన్నందున అంతటా అప్రమత్తం చేశారు. జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసు స్టేషన్‌లను గట్టి భద్రత నిఘా ఏర్పాటు చేశారు. మారుమూల గ్రామాల నుండి పట్టణాలకు వెళ్ళే వాహనాలను తనిఖీ చేస్తున్నారు. కొత్త వ్యక్తులు కనిపిస్తే వివరాలు తెలిసి వదిలేస్తున్నారు. పోలీసు స్టేషన్ నుండి ఎటు కిలోమీటర్ దూరం వరకు కనిపించే విధంగా నిఘా నేత్రం పెంచారు. రోడ్డు వెంబడి సీసీ కెమెరాలు అడవిలో సైతం గుర్తుపట్టే విదంగా డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేశారు. మావోయిస్టుల వారోత్సవాలకు ఆదిలోనే పోలీసులు అడ్డుకట్ట వేశారు. సమాచార వ్యవస్థను పటిష్టం చేశారు. పీఎల్‌జీఏ వారోత్సవాలు డిశంబర్ 2 నుండి 8 దాక నిర్వహించాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికి రెండు రోజులు కావస్తుంది. పోలీసు చర్యలతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొంది. మావోయిస్టుల టార్గెట్‌లను గ్రామం నుండి పట్టణాలకు వెళ్ళాలని హెచ్చరించారు. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసు బలగాలు హైవే రోడ్డు వెంబడి గస్తీని ముమ్మరం చేశారు. పసరా సీ.ఐ శంకర్ ఆధ్వర్యంలో ఎస్సై తన బలగాలను మొహరింపజేశారు. మేడారం నార్లాపురం, కాటాపురం, లింగాల వెళ్ళే మార్గాలలో ఏటూరునాగారం, మంగపేట, కొత్తూరు, దామెరతోగు ఏరియాలలో అప్రమత్తం చేశారు. గ్రామాలలోని ప్రజలు భయాందోళనను వీడి ప్రశాంత జీవనం నెలకొనే విదంగా చేయడంతో రైతులందరూ పంటపొల్లాల్లో పనులలో నిమగ్నమయ్యారు.

# మండల అభివృద్ధికి నిరంతరం కృషి



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధికి నిరంతరం శ్రమించడమే కాక తన సొంత మండలమైన నార్కట్‌పల్లి అభివృద్ధికి అలుపెరగక కృషి చేస్తున్నారు స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో దాదాపు ప్రతిరోజూ ప్రాత:కాలం నుండే ప్రజాసేవకు సిద్ధమవుతూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా మన్నలను పొందుతున్నారు. నార్కట్‌పల్లిని అభివృద్ధి పథంలో ముందంజలో ఉంచాలన్న ఆయన కృషి ఫలితంగానే రహదారి విస్తరణకు ముఖ్యమంత్రి చొరవతో 22 కోట్ల రూపాయలను మంజూరు చేయించారు.

అంతే కాకుండా మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడానికి కృషి చేస్తున్నారు. రోజూ లాగే ఆదివారం కూడా పట్టణ వీధులలో మార్నింగ్ వాక్ చేస్తూ అందరినీ పలకరిస్తూ వారి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ అవసరమైన చర్యలను అధికారులకు సూచించారు. అన్ని వీధులను కలియ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ సాగారు. రోడ్ల విస్తరణకు నిధులు మంజూరు చేయించినందుకు ప్రతీ ఒక్కరూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు, విసతరణలో భాగంగా జీవనాధారం కొల్పోనున్న చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట పట్టణ శాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు ,గ్రామస్థులు ఉన్నారు.

# పలువురిని సన్మానించిన ఎంపిటిసి

***నకిరేకల్,04, డిసెంబర్, ప్రభాతవార్త:***

చందుపట్ల గ్రామ ఎంపిటిసి ఇమ్మడపాక లక్ష్మివెంకన్న ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ కార్యాలయంలో వివిద హోదాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పలువురికి సన్మాన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. గ్రామంలో అంగన్వాడీ టీచర్‌గా పనిచేసిన గోనె నాగమణి నరసింహారావు ఇటీవల సూపర్వైజర్ పదోన్నతి పొందినందుకు గాను , అదేవిదంగా గ్రామంలో వంద రోజుల పినలో వికలాంగులకు వందశాతం పనిదినాలు కల్పించిన గ్రామ సెక్రటరీ శంకర్ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుపొందినందుకుగాను, ఇటీవలే డాక్టరేట్ పట్టాపొందిన గ్రామవాసి టంగుటూరుసైదులును గ్రామస్తుల తరుపున ఎంపిటిసి ఘనంగా సాన్మానించారు. అనంతరం ఎంపిటిసి మాట్లాడుతూ ఎంతో పట్టుదల ,కృషితో పదోన్నతి పనిచేసి తమతమ విధులలో ప్రతిభను చూపి గ్రామానికే



పేరు తెచ్చిన వారిని సన్మానించడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగాన్వడీ టీచర్ సూర్యకళ, నర్సింగ్ సోమేశ్వర్, తండు శ్రీను, నర్సింగ్ సత్తయ్య, గోనె నరసింహారావు, వివేకానంద యువజన మండలి అధ్యక్షులు బెజవాడనరేష్, సభ్యులు జె. వెంకటేశ్వర్లు, తండు నాగరాజు, పుట్ట సైదులు, కొల్లు శ్రీకాంత్, బుడిగె సోమేష్, పుట్ట సాయి, రాజశేఖర్, కె. సైదులు, బి. మహేష్, నిమ్మల నవీన్, మెన్‌స శంకర్, గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చర్చ్ పురుద్దరణ పనులకు శంకుస్థాపన



**కేతేపల్లి, 04డిసెంబర్, ప్రభాతవార్త:**

నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలంలో వివిద అభివృద్ధి నిర్మాణ పనలుకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంకుస్థాపన చేశారు. ఆదివారం చర్స్ పరిశుద్ద జపమాలమాతా దేవాలయం పురుద్దరణ పనులను ప్రారంభించారు. అదేవిదంగా స్మశానవాటిక ప్రహరీగోడ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 7సంవత్సరాలుగా సాధించలేని పనులను ఇప్పుడు సాధించుకోవడం జ రిగిందని, సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు సం తోషంగా ఉన్నారని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా సంక్షేమపథకాలు పవ్రేశపెట్టారని తెలిపారు. సర్వమతాలను గౌరవిస్తూ అన్ని మతాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నారని, మతాల పేరిట చిచ్చు పెడుతున్న మతతత్వ పార్టీలను తిప్పికొట్టాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినతరువాత క్రిష్టియన్‌లను అన్ని విధాల ఆదుకుంటున్న సిఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని కోరారు. కేతేపల్లి సమాధులవరకు సిసి రోడ్లును ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ,గ్రామ ప్రజా ప్రతి నిధులు, కేతేపల్లి చిర్చ ఫాధర్ ఎం. ఫ్రాన్సిస్, గ్రామ ,నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలి

**పెద్దవూర, డిసెంబర్ 4 ప్రభాతవార్త:**

ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సరిచేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ కెవి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో తప్పులు సరిచేసుకునుటకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అర్హులైన ప్రతి ఒక రూ ఓటర్‌గా నమోదు చేసుకోవాలన్నారు. జాబితాలో ఎవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవాలన్నారు. పెద్దగూడెం, శిరసనగండ్ల, తమ్మడపల్లి, కొత్తలూరు, బిఎల్‌ఓలకు ఓటర్ ప్రక్రియను కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిఎల్‌ఓలు, జి కుసుమ, జ్యోతి, నర్సమ్మప్రసాద్, కోట అంజి, యువకులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**త్రిపురారం, 04డిసెంబర్ ప్రభాతవార్త**

తిప్రురారం మండలంలోని బాబుసాయిపేట గ్రామానికి చెందిన కె. సత్యనారాయణకు 60వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం ఎమ్మెల్సీ ఎంసికోటిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యానికి చేయూతనిచ్చేందుకు ముఖ్యమంత్రి సహాయనిది పథకం దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆఆర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల యాజమాన్యం ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీ సాయిబాబా వారి మందిరం ప్రాంగణంలో ఆదివారం మాగంటి సూర్యం జ్ఞాపకార్థం వారి కుమారులు మాగంటి ప్రసాద్ , మాగంటి రమేష్ కలిసి వృద్ధులకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం చలికాలంలో ఈ కార్యక్రమం చేస్తున్నారు. అదేవిధంగా నిత్యం బాబా వారి మందిరంలో జరుగు నిత్య అన్నదానం ప్యాకెట్లు ఆదివారం వారి పేరున అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి కుంచాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోశయ్య వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఘననివాళి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి వాసవి కన్యకాపరమేశ్వరి నిత్యాన్నదాన సత్రంలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ, జిల్లా యువజన సంఘం, పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి చింతల వినోద్ కుమార్ మాట్లాడుతూ .. రోశయ్య చేసిన సేవలు చిరస్మరణీయం అని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-2010 బడ్జెట్‌తో కలిసి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని అన్నారు. ఇందులో చివరి ఏడుసార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషమని, బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చారుగుళ్ళ వెంకటనాగభూషణం, భద్రాచలం నియోజకవర్గం ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ ఉడతా నగేష్‌కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి ఇల్లందుల వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు రేపాక హరి, చిరునోముల రామకృష్ణ, పద్మ, మాస్టర్ ఉడతా మణిదీప్, రాము పాల్గొన్నారు.

## మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్‌పోస్టర్‌లు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలో మావో యిస్టులకు వ్యతిరేకంగా పలు గ్రామాలలో ఆదివారం వాల్‌పోస్టర్‌లు వెలిసాయి. ప్రజల మద్దతు లేకుండా ప్రజలపైనే ప్రజాయుద్ధమా .. కాలం చెల్లినా మావోయిస్టు సిద్ధంతాలతో రాద్ధంతమా .. మతి తప్పి .. గతి తప్పిన మావోయిస్టులను తరిమికొడతాం .. ఆదివాసీల అభివృద్ధికి అడుగులు వేద్దాం అనే నినాదాలతో ఈ వాల్‌పోస్టర్‌లు వెలిసాయి. ఆదివాసీ ప్రజలారా మేల్కొండి మావోయిస్టు పార్టీ ఉత్సవాలను బహిష్కరించండి అనే నినాదాలు ఈ వాల్‌పోస్టర్‌లో ఉన్నాయి.

# మా సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించండి

**-ఎమ్మెల్యే వీరయ్యకు వినతిపత్రం**

**సమర్పించిన ట్రైబల్‌స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను ఆదివారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా ట్రైబల్‌స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిందిగా వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నగిరిజన సంక్షేమ హస్టల్స్, పాఠశాలలో పనిచేస్తున్న అర్హులైన డైలీవేజ్ వర్కర్స్ అందరిని క్రమబద్ధీకరించాలని, రెగ్యులైజేషన్‌కు అర్హులు కానీ వారందరిని టైమింగ్స్ స్కేల్ ఇస్తూ 30 శాతం పిఆర్సీ కలుపుతూ అన్ని జిల్లాలోని ఉన్న డైలీవేజ్ వర్కర్‌లను సమానంగా ప్రతి నెల 5వ తారీఖులోగా జీతాలు చెల్లించాలని, ఆరోగ్య భీమా కల్పిస్తూ ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని తదితర డిమాండ్‌లను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించాల్సిందిగా ఆ వినతిపత్రం ద్వారా కోరారు. పట్టణ కాంగ్రెస్ నాయకులు సరెళ్ళ నరేష్,, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు సతీష్, బంధం శ్రీనివాస్‌గౌడ్, సరెళ్ళ వెంకటేష్, ఉబ్బ వేణు, తెల్లం నరేష్, దేవకి, సరిత, హసీనా, వసీమా, జిల్లా ట్రైబల్ స్కూల్ అండ్ హస్టల్స్ డైలీవేజ్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం సీఎస్ఐ పాఠశాల సమస్యలు పరిష్కరిస్తాం

**-డా.తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో సీఎస్ఐ ప్రాథమిక పాఠశాలను టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ డా.తెల్లం వెంకట్రావు ఆదివారం సందర్శించారు. సీఎస్ఐ యాజమాన్యం పాఠశాల అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, పాఠశాలలో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక పాఠశాలకు విద్యార్థులకు వచ్చే సంఖ్య తగ్గిపోతుందని, గ్రామస్తుల ఆయన దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో ఆయన స్పందిస్తూ లక్ష్మీనగరంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల ప్రభుత్వ విద్యాశాఖలో విలీనం అయ్యేలా తన వంతు కృషి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. చిన్నారులను భవిష్యత్తు తీర్చిదిద్దే పాఠశాల ఇటువంటి ధీనస్థితిలో ఉండడం బాధకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తు కొరకు ప్రభుత్వ పాఠశాలల్లోఎంతో మెరుగైన సదుపాయాలను కల్పిస్తున్నా సీఎస్ఐ పాఠశాల ఇటువంటి ధీనస్థితిలో ఉండడం దారుణమని, ఈ పాఠశాల పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని, ప్రభుత్వ విద్యాశాఖలో విలీనమయ్యేలా కృషిచేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, రైతు బందు సమితి అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు, కణితి రాముడు, మద్ది రాము, బింగి నాగేశ్వరరావు, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపురం స్కూల్ జోన్‌లో రోడ్డు ప్రమాదాలు

**-జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్ మార్కింగ్ నిర్మాణాల కోసం విద్యార్థుల తల్లిదండ్రుల మొర**

**-పాఠశాల జోన్ రహదారిపై అతివేగంగా వాహనాల రాకపోకలు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*





దుమ్ముగూడెం మండల పరిధిలోని అత్యధిక విద్యార్థులు చదువుతున్న నర్సాపురం గ్రామంలో ఉన్న సూదిరెడ్డి నాగిరెడ్డి ఆదిలక్ష్మమ్మ జిల్లా పరిషత్ మెమోరియల్ పాఠశాల వద్ద స్కూల్ జోన్ రహదారిపై జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్ మార్కింగ్ లేక తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోనే అత్యధిక విద్యార్థులు చదువుతున్న ఈ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భద్రాచలం, చర్ల ప్రధాన రహదారి పక్కనే ఉండడం వలన అతివేగంగా రాకపోకలు సాగిస్తున్న వాహనాల వల్ల అప్పుడప్పుడు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంటికి వచ్చే వరకు ఆందోళన చెందుతున్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల వద్ద ప్రధాన రహదారికి ఇరువైపులా స్కూల్‌జోన్ మరియు గో .. స్లో .. సూచికను తెలిపే బోర్డులు లేకపోవడం వల్ల రహదారిపై వెళ్ళే వాహనాలు అతివేగంగా వెళ్తున్నారు. పాఠశాల ప్రారంభం మరియు ముగింపు సమయంలో విద్యార్థులు రహదారి దాటే సమయంలో పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అలాగే పాఠశాల సమీపంలో ప్రముఖ దేవాలయం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచల క్షేత్రానికి నిత్యం అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని వెళ్తుంటారు. అట్టి సమయంలో కూడా అతివేగంగా వస్తున్న వాహనాలు వల్ల రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో పాఠశాల వద్ద ప్రధాన రహదారిపై సంబంధిత ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, ఎత్తైన స్పీడ్ బ్రేకర్‌లను నిర్మించారు. డబుల్‌రోడ్డు ఉన్న రహదారిపై స్పీడ్ బ్రేకర్‌లు తీసివేయాలని కోర్టులు ఆదేశించడంతో అట్టి స్పీడ్‌బ్రేకర్‌లను అధికారులు తొలగించారు. అట్టి స్పీడ్‌బ్రేకర్‌ల స్థానంలో జీబ్రాలైన్, సెంట్రల్ మార్కింగ్‌ను నిర్మించేలా అదికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై దుమ్ముగూడెం క్రాస్‌రోడ్డు వద్ద చిన్ననల్లబెల్లి, పెద్దనల్లబెల్లి ప్రదాన కూడలి వద్ద, లక్ష్మీనగరం, బుర్రవేముల గ్రామసమీపంలో ఈ జీబ్రాలైన్,సెంట్రల్‌లైన్ మార్కింగ్‌ను ఆర్ అండ్ బీ శాఖాదికారులు నిర్మించారు. అదేవిదంగా నర్సాపురం గ్రామంలో కూడా స్కూల్‌జోన్ ప్రాంతంలో జీబ్రాలైన్, సెంట్రల్‌లైన్‌ను మార్కింగ్‌ను నిర్మించాలని ఆ గ్రామస్తులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు సంబంధిత అధికారులకు విన్నవించుకుంటున్నారు.



# రామంజపూర్‌లో శ్రీ వినాయక ఇండస్ట్రీస్ ప్రారంభం

**మిల్లును ప్రారంభించిన అసోసియేషన్ అధ్యక్షులు**

**రైస్ మిల్ పారిశ్రామిక రంగంలో అభివృద్ధి చెందాలి**

**జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, సర్పంచ్ రాజిరెడ్డి**

*వెంకటాపూర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

రైస్ మిల్లు యజమానులు పారిశ్రామిక రంగంలో ఎదిగి అటు ప్రభుత్వానికి ఇటు రైతులకు సేవలందించాలని రైస్ మిల్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు కాట్రగడ్డ సతీష్ కుమార్, గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్‌లు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని రామంజపూర్ గ్రామంలో నివాయక రైస్ మిల్లును ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ య్య, సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డిలతో కలిసి ఆదివారం ప్రారంభించారు. మిల్లులో పూజారులు పూజలు నిర్వహించిన అనంతరం మొదట రిబ్బన్ కట్ చేసి, మిల్లులోని మోటర్లను ఆన్ చేసి, వడ్లను బియ్యంగా మార్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యంను సిఎంఆర్ ద్వారా నాణ్యమైన బియ్యం తయారు చేసి ప్రభుత్వానికి సరఫరా చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించి ప్రారంభం చేసిన మిల్లు అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార ్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ అఫీసర్ ప్రసాద్, రైస్ మిల్లు అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షనితో పాటు ప్రధానకార్యదర్శి గోపు వాసుదేవ రెడ్డి, కోశాధికారి ఆరె విజెందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేపాల సత్యనారాయణ, సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్, రజాక్, వి.ఎన్ రెడ్డి, వెంకటేశ్వర్ రావు, విలెందర్, ఉపాధ్యక్షులు నల్లబెల్లి దేవేందర్ రావు, జయశంకర్ జిల్లా అధ్యక్షులు కోరె రవి, ప్రధానకార్యదర్శి పెండెం రేపాల్, ఉపసర్పంచ్ రాజీరు, ఫర్పెక్ట్ కంపెనీ డీలర్ కళ్యాణ చక్రవర్తి, కన్ స్ట్రక్షన్ ఇంచార్జీ ఎండీ అజ్జు భాయ్, లైన్ ఇన్ స్పెక్టర్ సమ్మిరెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ఫ్రెండ్లీ పోలీస్‌కు అర్థం చెబుతున్న ఎస్సై

**కౌన్సిలింగ్ ద్వారా ప్రజలకు అవగాహన**

**శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన మార్కు**

*వెంకటాపూర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో గత మూడు నెలల క్రితం విధుల్లో చేరిన వెంకటాపూర్ ఎస్సై ఎస్.కె తాజోద్దీన్ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో తనకంటూ ఓ మార్కు సాధిస్తున్నారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన నినాదం ఫ్రెండ్లీ పోలీస్ కు అర్థం చెబుతు న్నారు. వివిధ కారణాల వలన గొడవలు పడి పోలీస్ స్టేషన్‌కు వస్తున్న వారికి తనదైన శైలిలో అవగాహన కల్పిస్తున్నారు. ప్రధానంగా భార్య భర్తల పంచాయతీ, తం డ్రి కొడుకుల పంచాయతీ, చట్టానికి లోబడి తన పరిధిలోని గెట్టు పంచాయతీలు, భూముల పంచాయతీ విషయంలో వారికి కౌన్సి లింగ్ నిర్వహిస్తూ గొడవలకు పోవద్దని సూచిస్తున్నారు. భూములకు సంబంధించిన గొడవలు ఏమైనా ఉంటే గొడవలు పెట్టుకోకుండా సంబంధిత శాఖ ద్వారా పరిష్కరించుకోవాలని, లేనట్లైతే కోర్టులో పరిష్కరించుకోవాలని పేర్కొంటున్నారు. సమస్య ఏదైనా శాంతియుతంగా పరిష్కరించుకోవాలని, ప్రశాంత జీవనం గడపాలని వారికి తెలియజేస్తున్నారు. యువజన సంఘాలను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతి ఒక్కరు మంచి మార్గంలో నడువాలని కోరుతున్నారు. వెంకటాపూర్ మండలంలోని అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. తన పోలీస్ స్టేషన్ పరిధిలోని సిబ్బందితో సమన్వయంగా వ్యవహరిస్తూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ మండల ప్రజల సేవలో నిమగ్నమయ్యారు.



# పార్లమెంట్ సమావేశాల్లో గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టాలి

**మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్**

*ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ఈ నెల 7వ తేదీ నుండి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ములుగు గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టాలని మహబుబాబాద్ మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో సిపిఐ (ఎంఎల్) మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన, ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తేదీ లోపు బిల్లు ప్రవేశపెట్టకపోతే 12 వ తేదీ నుండి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి మాట్లాడుతూ ఈ నెల 12 వ తేదీన అఖిల పక్షం జేఏసీ కమిటీ ఎన్నిక ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం, ములుగు జిల్లా కోసం ఏ విధంగా ఉద్యమాలు నిర్వహించినామో అదే స్పూర్తితో గిరిజన యూనివర్శిటీ సాధన కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. గిరిజన యూనివర్శిటీ బిల్లు ప్రవేశపెట్టకపోతే ములుగులో ఉద్యమం కొనసాగిస్తామని అన్నారు. జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం జాప్యం చేయరాదని తెలిపారు. బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొట్ల కార్తీక్ మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ కోసం ముందుండి పోరాడతామని అన్నారు. సర్పంచు ఫోరం ములుగు జిల్లా నాయకులు అహ్మద్ పాషా మాట్లాడుతూ గిరిజన యూనివర్శిటీ కోసం తామంతా ఏ త్యాగాలకైనా సిద్ధమని పేర్కొన్నారు. వైఎస్సా ్సర్ జిల్లా యూత్ అధ్యక్షులు అన్న తిరుపతి మాట్లాడుతూ యూనివర్శిటీ కోసం జెండాలు, ఎజెండాలు పక్కన పెట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో నంగార భేరి నాయకులు రాహుల్ నాయక్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు పల్లె స్వామి, కొమురయ్య, నాంపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.




## ములుగు వార్త

# ములుగులో నేటి ర్యాలీని విజయవంతం చేయాలి

**కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ**

*వెంకటాపూర్, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*



రైతులకు గుదిబండగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 5వ తేదీన కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరిగే ర్యాలీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు రైతులకు పట్టా పాసు బుక్కులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న ధరణి పోర్టల్ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు ఎడ్ల బండ్లతో, ట్రాక్ టర్లతో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు సూర య్నారాయణ తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క, కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, టిపిసిసి సభ్యులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి హాజరవుతున్నారని ఆయన పేర్కొన్నారు. వెంకటాపూర్ మండలం నుండి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాళ్లు, యూత్ నాయకులు, కార్యకర్తలు, సీతక్క అభిమానులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సూర్యనారాయణ కోరారు.

# సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

*ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలో తెలంగాణ సూపర్ స్టోర్‌ను ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, బానోత్ జైల్ సింగ్ లు ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మహేష్ గౌడ్, టిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడుతనపెల్లి మోహన్ గౌడ్, గడ్డమీది భాస్కర్, భూక్య అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సీతక్క

*ములుగు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :*

ములుగు మండలంలోని మల్లంపల్లిలో ఆదివారం జరిగిన మినీ క్రిస్మస్ వేడుకలకు కాంగ్రేస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు నల్లెల కుమార స్వామి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, ఫిషర్ మెన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోల్కొండ రవి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్యాం రావు, రాము, రాజిరెడ్డి, వెంకన్న, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, ఐలయ్య, నరేందర్, కుమార్, సాంబయ్య, పైడి, బద్రి, రమణాకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, మహేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవు

### -కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



రాజ్యాంగంపై నమ్మకంలేని మావోయిస్టులను గ్రామాల్లోని రానియొద్దని వారికి ఎవరూ సహకరించినా చర్యలు తప్పవని కాటారం ఎస్ఐ దాసరి సుధాకర్ హెచ్చరించారు. మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పిఏల్జీఏ వారోత్సవాల నేపథ్యంలో ఎస్ఐ సుధాకర్, సిఆర్పిఎఫ్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ సుధాకర్ మాట్లాడుతూ..మావోయిస్టు సిద్ధాంతాలకు కాలం చెల్లిందని వారి వల్ల ప్రజలకు పలు ఇబ్బందులు తప్పా ఏప్రయోజనం లేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. యువత (గుడుంబా, గంజాయి, గుట్కా, గేమింగ్)లకు దూరంగా ఉండాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు.



## మావోయిస్టులను సహకరిస్తే కఠిన చర్యలు

### -కొయ్యూర్ ఎస్ఐ-2 ప్రశాంత్

మల్హర్‌రావు, డిసెంబర్ 4, ప్రభాతవార్త

సంఘ విద్రోహక శక్తులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని కొయ్యూరు ఎస్ఐ–2 ప్రశాంత్ హెచ్చరించారు. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఆదివారం మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ప్రజలతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాజ్యాంగంపై నమ్మకంలేని మావోయిస్టులను గ్రామాల్లోరి రానివ్వరాదని గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తే సమాచారం అందించాలని కోరారు. మావోలతో సమాజంలో అశాంతితో పాటు గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. వారోత్సవాల్లో భాగంగా పకడ్బందీగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. వారివెంట కొయ్యూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఔదార్యం

### -సహచరుడి కుటుంబానికి

### రూ.30వేల ఆర్థిక సాయం

చిట్యాల, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992 ఎస్ఎస్సీ బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ ఔదర్యాన్ని చాటుకున్నారు. మండలకేంద్రానికి చెందిన ఎండి రజాక్ అనారోగ్యంతో ఇటీవ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు 16మంది అతని కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పించేందుకు సంకల్పించారు. వివిధ హోదాల్లో ఉన్న విద్యార్థులు రూ.30వేల నగదును జమ చేసి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసి



ఆదర్శంగా నిలిచారు. పూర్వ విద్యార్థులు అందజేసిన ఆర్థిక సహయానికి స్థానిక స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పప్పుల రవీందర్, నల్ల రవి, గోపగాని భాస్కర్, కొంగర సదాశివ రాఉ, ఆమనగంటి శ్రీనివాస్, బొమ్మ రాజమౌళి, సుధగాని శ్రీనివాస్, ర్యాకం రవీందర్, దేవ శ్రీనివాస్, బుర్ర శ్రీనివాస్, వెల్దండి శ్రీనివాస్, రఘు కుమార చారి, ఖాజా మోహినుద్దీన్, నర్సాపురం శ్రీనివాస్, సురేందర్, మృతుడి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అపరిచితులకు సహకరించకండి

### -పలిమెల ఎస్ఐ అరుణ్

పలిమెల, డిసెంబర్ 4, ప్రభాతవార్త



పలిమెల మండలకేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా ఎస్ఐ అరుణ్ ఆధ్వర్యంలో కార్డెన్‌సర్చ్ నిర్వహించారు. గ్రామంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అనుమానితులను వియారించి వదిలేశారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. పలిమెల మండలం అంతర్‌రాష్ట్ర సరిహద్దుగా ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ అరుణ్‌తో పాటు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



గణపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో రైతుమిత్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..రైతులందరూ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని, రైతులు మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు నారగాని దేవేందర్ గౌడ్, పోతుల ఆగమ్మ, సిఏసిఎస్ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలుసాని లక్ష్మీనరసింహ రావు, రేగొండ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు కోల జనార్ధన్, మాజీ ఎంపిపి వడ్లకొండ నారాయణ గౌడ్, కట్ల శంకరయ్య, కసిరెడ్డి వెంటకరమణ ఆరెడ్డి, డాక్టర్ జన్నయ్య, మోతే కురుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు గుర్రం తిరుపతి గౌడ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిన సాంభయ్య ముదిరాజ్, హాఫీజ్, దివి వంశీ నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవారత్న అవార్డు అందుకున్న ఆకుల సుభాష్

గణపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



మండలంలోని ధర్మరావుపేట గ్రామానికి చెందిన ఆకుల సుభాష్ సామాజిక సేవ రత్న అవార్డును అందుకున్నారు. తెలుగు వెలుగు సాహితీ వేదిక 10వ వార్షికోత్సవంలో జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ 2022 కార్యక్రమంను హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమంలో సుభాష్ సామాజిక సేవలను గుర్తించి సామాజిక సేవ రత్న అవార్డును తెలుగు వెలుగు సాహితీ వేదిక అధ్యక్షుడు నలబోజు మోహనరావు, వ్యవస్థాపకులు పోలోజు రాజకుమార్, గిన్నీస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత బ్రాహ్మశ్రీ డా.వంగాల శాంతికృష్ణ ఆచార్య చేతుల మీదుగా అవార్డును సుభాష్ అందుకున్నారు. అవార్డు అందుకున్న సుభాష్‌కు మండలంలోని ప్రజాప్రతినిధులు పలువురు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన కానిస్టేబుల్ సతీష్

గణపురం, డిసెంబర్ 4, ప్రభాతవార్త



ఈనెల 9, 10, 11వ తేదీలలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జెఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు గణపురం మండలంలో కానిస్టేబుల్‌గా నిర్వహిస్తున్న కంచర్ల సతీష్ ఎంపికయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర స్థాయి ఎంపికకు కృషి చేసిన ఉమమడి బాల్ బ్యాడ్మింటన్ జనరల్ సెక్రటరీ వీరన్నకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు. వరుసగా 6వ సారి రాష్ట్ర స్థాయి బాల్ బ్యాడ్మింటన్ క్రీడలకు ఎంపికైన సతీష్‌కు ఎస్ఐ అభినవ్, పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

## నేడు చింతకానిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

కాటారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త

మండలంలోని చింతకాని గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో నేడు వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు పిఏసిఎస్ సిఈఓ ఎడ్ల సతీష్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఉదయం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కావున సంబంధిత సింగిల్ విండో పాలకులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందరూ సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా సిఈఓ సతీష్ ప్రకటనలో పేర్కొన్నారు.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కమిషనర్ దంపతులు

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 04:** వరంగల్ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎ.వి రంగనాథ్ అదివారం కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కమిషనర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిషనర్ ఆయన మాట్లాడుతూ శ్రీ భద్రకాళిఅమ్మవారు చాలా మహిమాన్వితమైన



దేవత అన్నారు. నమ్మి కోలిచిన వారికి కోంగు బంగారం లా కరుణిస్తుందని అన్నారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లో విధులు నిర్వహించానని అప్పటి నుంచి అవకాశం ఉన్న ప్రతి సారి అమ్మవారిని దర్శించుకుంటామన్నారు. ఇప్పుడు వరంగల్ పోలీస్ కమిషనర్ గా భద్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని అందుకే అమ్మవారి దర్శనానికి సకుటుంబ సమేతంగా వచ్చానాని తెలిపారు.

వరంగల్ వార్త

# దివ్యాంగురాలి పై వేదింపులు

**..భార్య కూతురును వదిలి రెండో భార్యతో కాపురం**
**..ప్రశ్నించి నందుకు కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు**
**..విడాకులు ఇవ్వమని మొదటి భార్య పై వేధింపులు**
**..రెండో భార్యతో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న పోలీసులు**

**వరంగల్ క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 04:** దివ్యంగురాలైన ఓమహిళా ధైర్యాన్ని వీడకుండా భర్త కోసం పోరాటం చేస్తోంది. బిడ్డను వదిలేసి చేసుకున్న భర్త చుట్టపు చూపుగా ఇంటికి రాకపోయినా కూతురును సాదుకుంటూ జీవితాన్ని ఎదురించింది. తన భర్త ఇంకో మహిళను వివా హం చేసుకుని కాపురం చేస్తున్నాడని తెలిసి తట్టు కోలేక పోయింది. తిరగాని పెద్ద మనుషులు లేరు ఎక్కని పోలీస్ స్టేషన్ మెట్టు లేవు. న్యాయం జరుగక పోయి నా ధైర్యంతో ముందుకెళ్తూ కుటుంబం కోసం ఆరాట పడుతోంది. తన భర్త మరో మహిళను వివాహం చేసుకున్నాడని పోలీసులు రెడ్‌హ్యాండెడ్ గా పట్టుకోవడం తో గుండె పగాలేలా రన్నీరు పర్యంతం కావడంతో స్థానిక చూపులను



కదిలింప జేస్తోంది.

**ఇరువై ఏళ్ల కాపురం :**

సూమారు రెండు వసంతాలు కాపురం చేసిన భర్యను ఇంటర్ చదివే కూతురును వదిలేని మరో మహిళతో కాపురానికి పాల్పడ్డాడు ఓ ప్రభుద్దుడు. నాడు నువ్ దిక్కు నువ్ లేనిదే నేను లేను అంటూ మాయ మాటలు చెప్పి లొంగదీసుకోని వివాహం చేసుకున్నాడు. అదే రీతీలోమరో మహిళను మాయ మాటలతో వివాహం చేసుకోని కాపురం కోనసాగిస్తున్నాడు. తీరా పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోవడంతో విడాకుల పత్రం పోలీసులకు చూపించడంతో పోలీసులతో భాధితురాలు ఆశ్చర్యానికి గురైయ్యారు. 2008 వరకు తనతోనే ఉన్న తన భర్తకు 2009 లో విడాకులు ఎలా వచ్చాయో తనకు అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది.

**లోక్ అదాలత్‌లో కాంప్రమైజ్:**

2009 జూన్‌లో విడాకులు వచ్చాక 2009 అక్టోబర్ 498 కేసు నమోద్ ఎలా అయ్యింది. దానికి తన భర్త ఒప్పుకున్నాడు అని ప్రశ్నించింది. జైలుకు పోయిన తన భర్త కాంప్రమైజ్ కోసం పెద్దఘమనుషుల సమక్షంలో మాట్లాడుకుని లోక్ అదాలత్ లో 2012 లో కాంప్రమైజ్ అయాృమని ఇంకో మహిళతో పెళ్లి చేసుకోవడంతో ఎం చేయాలో అర్ధం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. రెడహ్యాండెడ్ గా దొరికాడని సాటి మహిళకు మోరల్ సపోర్ట్, చేస్తున్నానని పోలీసులతో అనడం ఆశ్చర్యం కలిగిందని దివ్యంగురాలైన తనకు ఇంటర్ చదివిన తన కూతురు కు ఇవ్వని సపోర్ట్ ఓ మహిళకు ఇవ్వడం బాధాకారంగా ఉందని కన్నీరు పర్యంతం అయ్యింది. సంభంధింత అధికారులు పెద్ద మనుషులు తనకు తన కూతురుకు న్యాయం చేయాలని ప్రాధేయ పడుతుంది.

# హకి సెలక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న అరూరి విశాల్

**మామునూర్ ప్రభాతవార్త డిసెంబర్ 04:** గ్రేటర్ వరంగల్ 43 వ డివిజన్ పెన్షన్ పూర్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా హకి అసోసియేషన్ వారి అధ్వర్యంలో నిర్వహించిన సీనియర్ హకి సెలక్షన్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ మీడియా



కన్వీనర్ అరూరి విశాల్. ఈ సందర్భంగా అరూరి విశాల మాట్లాడుతూ క్రిడలతో పాటు విద్యార్ధులకు చదువు కూడ ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్దానిక డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్ , రైతు బందు సమితి మండల కో అర్డినేటర్ కంకణాల సంపత్ రెడ్డి 44వ డివిజన్ అధ్యక్షుడు దోపతి జయపాల్ రెడ్డి ఇనుగాల జోగారెడ్డి మన్నె హరిష్ తెరాస నాయకులు హకి అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

# నవ దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజయ్య



**వేలేరు ప్రభాతవార్త డిసెంబర్ 04:** మండలంలో కమ్మరి పేట గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ జోడుమంతల కిరణ్ వివాహనికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హజరయ్యారు. నూతన వధువరులు జోడుమూతల రవళి కిరణ్ దంపతులను అశీర్వదించారు. మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య ఏంపిపి కేసిరెడ్డి సమ్మి రెడ్డి జడ్పిటిసి చాడ సరిత ఎస్ఐ కే నవీన్ కుమార్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి కిర్తి వెంకటేశ్వర్లు కామిత మాధవ రెడ్డి ఎండి జాని అంగోత్ సంపత్ బాల్లె వెంకటేశ్వర్లు అయితే శేఖర్ సర్పంచులు జోడుముంతల రమేష్ మురావత్ లింగం ఇంజపురి మల్లికార్జున్ జె.వి రవి సర్పంచులు ఎంపిటిసి సభ్యులు మండల నాయకులు విత్రులు బంధువులు శ్రేయభిలాషులు హజరయ్యారు.

# ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం



**నడికూడ, ప్రభాతవార్త:** వ్యవసాయ భూముల్లో ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారు. నిలబడితే తాకే విదంగా ఉండి కిందకు వేలాడుతూ ప్రాణాంతకంగా మారుతు న్నాయి. రైతులు పనులు చేసేటపుడు గమనించకుండా ఉన్నట్లయితే తీగలు చేతికి తగిలి ప్రాణాలు పోయే పరిస్తితి ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వ్యవ సాయ భూముల వద్ద విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించి ప్రమాదాలు జరగకుండా ప్రమాదకరంగా ఉన్న వాటిని గుర్తించి సరి చేయకపోవడంతో ఇలా ప్రమాదకరంగా మారుతు న్నాయి. అంతే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కూడా ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకపోవడం వల్ల కూడా ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. నోరు లేని జావాలు మృత్యువాత పడుతు న్నాయి. వేలాడుతున్న తీగల వలన షార్ట్ సర్క్యూట్‌తో పంట నష్టాలు జరిగాయి. మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ శివారులోని జయసాగర్, గుండెబోయిన సాంబయ్య అనే రైతులు వ్యవసాయ పనులు చేసుకోవాలంటే వేలాడుతున్న తీగలతో ప్రతీ సంవత్సరం ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని వారు పేర్కొన్నారు. తీగలు చేతికందే విదంగా ప్రమాదకరంగా మారాయాని భయాందోళనతో పనులు చేస్తున్నామని తెలిపారు. అధికారులు పట్టించుకోని వ్యవసాయ భూముల వద్ద పర్యవేక్షించి ప్రమాదకరంగా ఉన్న వాటిని గుర్తించి ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# పాదయాత్రను అడ్డుకోవడం బాదాకరం



**నెల్లికుదురు, డిసెంబర్ 4, ప్రభాతవార్త** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల పాద యాత్రను అడ్డుకోవడం విచారకరమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుగులోతు రామునాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ....వైఎస్ షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం తెరాస పార్టీకి మంచిది కాదన్నారు. ప్రజల్లో షర్మిలకు పెరు గుతున్న ఆదారణను చూసి ఓర్వలేకనే తెరాస పార్టీ అడ్డుకుం టుందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో వైఎస్ షర్మిల పాదయాత్రను పూర్తి చేసితీరు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాకుబ్, సతీష్ నాయక్, కిషన్‌నాయక్, సుమన్, వెంకటేష్ పాల్గొన్నారు.

# అసలు ముద్దాయిని అరెస్టు చేయాలి

**వరంగల్ ప్రభాతవార్త నవంబర్ 04:** దళిత యువతి పై అత్యాచారం చేసిన అభియోగం ఎదుర్కొంటున్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పిఎ శివతో పాటు అసలు ముద్దాయిని అరెస్టు చేయాలని వరంగల్ బిజెపి డిమాండ్ చేశారు. భారతీయ జనతాపార్టీ వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆడెపు వెంకటేశ్వర్లు డివిజన్ అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్ అధ్వర్యంలో వ్యతిరేకిస్తూ ఎమ్మెల్యే అమన పిఎ చిత్రాపటానికి కోడిగుడ్లు కొట్టి నిరసనా తెలిజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కాంటెస్టెడ్ కుసుమ సతీష్ పాల్గొన్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఈ కిచకపర్వంలో ఎమ్మెల్యే పిఎను ఇప్పటివరకు ఎందుకు ప్రెస్ ముందుకు తీసుకరాలేదని అలాగే ఎఫ్ఐఆర్ కాఫిని పబ్లికు డొమాండ్ లో ఎందుకు పెట్టలేదని డిమాండ్ చేశారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం జరిగే అవకాశం ఉన్నదని ఈ కేసులో నేరుగా ఎమ్మెల్యే ఉన్నరా లేక ఆయన గన్‌మెన్లు ఉన్నరా అలాగే కొత్తగా లోకేష్ పట్టేల్ పేరు వినిపిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. అలాగే ఎమ్మెల్యే వెనుక ఖద్దరు బట్టలు వేసుకొని తిరిగే బడా నాయకులు ఉన్నారా అనీది బహిర్గతం కావాలంటే కేసును ప్రత్యేక పోలీస్ విభాగంతో విచారణ చేసి నిగ్గు తెల్చాలని అన్నారు. తూర్పు ఎమ్మెల్యే ప్రతి దినం డివిజన్‌లలో ఇలాంటి రేఫిస్టు రౌడి షీటర్లను గుండాలను వెనుకోసుకోని తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తూ ఇలాంటి రౌడీలను ప్రోత్సహించాడం ఎంత వరకు




సమంజసం అని వెంటనే ఎమ్మెల్యేను బర్తరఫ్ చేసి అమాయక ప్రజలను కాపాడాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధికార ప్రతినిది బండి సమ్మయ్య మాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు కనకుంట్ల రంజిత్ ఎరుకల రాఘునా రెడ్డి ప్రచాన కార్యదర్శి భైరి శ్యామ్ తూర్పు నిమోజక వర్గం ఐటి సోషల్ మీడియా కన్వీనర్ ఇనుముల అరుణ్ మహాళా మెర్చా అధికార ప్రతినిధి బండి సుజాత, నాయకులు పుప్పాల రాజేందర్, మాదాసు, రాజు, ఇనుముల అజయ్ ఎల్లబోయిన చంద్రమెహన్ పుప్పాల ప్రవీణ్, మధు, పలు డివిజన్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనగామ వార్త

# రాష్ట్ర సంపదపెంచి ప్రజలకు పంచడమే కేసీఆర్ లక్ష్యం

## -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :**

దేశానికి అన్నంపెట్టేస్థాయిలో దిక్సూచిగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని మళ్లీ వచ్చే ప్రభుత్వం టీఆర్ఎస్‌పార్టీయేనని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మండలకేంనరదంలోని ఎస్‌వీ గార్డెన్‌లో మండల పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం మండలపార్టీ అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థాయిలో అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. నాడు ఆంధ్రులపాలనలో జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట తీరని కరువు, దుర్భర స్థితిలో ఉండేదన్నారు. కేసీఆర్ సారథ్యంలో గోదావరి జలాలను తీసుకవచ్చి బీడుబారిన నేలలను పచ్చని పంటలుగా మార్చి ప్రతీ ఎకరాసాగులోకి తీసుకరావడం జరిగిందన్నారు. నేడు ప్రతీ ఇంటి ఒకపెన్షన్ పలు సంక్షేమ పథకాలు పొంది రైతును రాజుగా మార్చడం జరిగిందన్నారు. బీజేపీ కాంగ్రెస్‌నాయకులు గ్రామాల్లోకి వస్తే ఇంత అభివృద్ధి మీ ప్రభుత్వాల్లో ఎందుకు జరగలేదని నిలదీయాలన్నారు.

**– బచ్చన్నపేటను మున్సిపాలిటీ ఏర్పాటుకు కృషిచేస్తా..:**

మండలంలో 26గ్రామాలు ఉన్నాయని మరో నాలుగు శివారు గ్రామాలు ఉన్నాయని జిల్లాలోని అతిపెద్ద మండలంగా గుర్తించబడిన బచ్చన్నపేటను త్వరలోనే గోపాల్‌నగర్ కలుపుకని మున్సిపాలిటీగా ఏర్పాటుకు కృషిచేస్తానన్నారు. దీంతోపాటుగా మండలకేంద్రంలోనూ ప్రభుత్వ జూనియర్ కాలేజీ, బచ్చన్నపేట మండలాన్ని నర్మెట, తరిగొప్పులను కలపుకుని నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి కొత్త గోదాములు కావాల్సినంత ఖాళీ స్థలం ఉండడంతో ఏర్పాటుకు తీర్మానం ఆమోదం కూడా పూర్తయిందన్నారు. జనవరిలో 420ఇండ్లకు మంజూరు చేస్తున్నట్లు ప్రతీ గ్రామంలో సీనియర్ తెరాస కార్యకర్తలను లబ్ధిదారులుగా గుర్తించి వారికి అందచేయాలన్నారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు సిద్దులగుట్ట దేవస్థానం కమిటీని త్వరలోనే పూర్తిచేస్తామన్నారు. ఇటీవల బీజేపీ కాంగ్రెస్ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇందుకు ఒకరికి నలుగురు చొప్పున కార్యకర్తలు సోషల్‌మీడియాలో జవాబు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రమణారెడినడ, జడ్పీవైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీఈప నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు సతీష్‌రెడినడ, దూడల కనకయ్య, పులిగిల్ల పూర్ణచందర్, వడ్డెపల్లి ఉపేందర్‌రెడినడ, చింతపండు భాలకృష్ణ, గంధమల్లనరేందర్, మల్లవరం వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రనసాద్, షబ్బీర్ బాల్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని వావిలాల గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ బూత్ కమిటీలలో యువత, సోషల్‌మీడియా, మహిళల పాత్ర ప్రత్యేకంగా ఉండాలని తెరాస పార్టీకి అందరూ కట్టుబడి పనిచేయాలన్నారు. టీఆర్ఎస్‌పార్టీ అంటే ఒక నిబద్ధత కలిగిన పార్టీ అందరు పార్టీకి కట్టుబడి దయన్నకు సైనికులుగా ఉండాలన్నారు. సమావేశంలో సర్పంచ్ గంటా పద్మభాస్కర్, ఉపసర్పంచ్ కోల విజయరాజు, నాయకులు యాకయ్య, లింగయ్యకుమార్, సోమయ్య, మల్లేశ్, శ్రీను, వెంకన్న, యాకయ్య, ఉపేందర్, రంజాన్, శోభన్ పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రాడా స్ఫూర్తితో క్రీడలు ఆడాలి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు4 ప్రభాతవార్త :**

మండలంలోని చాగల్లు గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన



సబ్‌జూనియర్ కబడ్డీ ఎంపికల కార్యక్రమానికి రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రీడాకారుల అన్నదాత బెలిదె వెంకన్న పాల్గొని మాట్లాడారు. క్రీడల వల్ల క్రీడాకారులలో స్నేహాభావం, శరీర ధారుద్యం పెరుగుతుందని తెలిపారు. ఈ ఎంపికలలో ఎంపికైన ప్రతీ క్రీడాకారుడు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించగలమన్నారు. ఇక్కడ ఎంపికైన వారు ఈనెల 16,17,18,19తేదీలలో మంచిర్యాలలో జరగబోయే ఇంటర్ డిస్ట్రిక్ట్ టోర్నమెంట్ కం సెలెక్షన్ స్టేట్ చాంపియన్‌షిప్‌లో పాల్గొంటారని అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. తాము అడిగిన వెంటనే స్పందించిన బీజేపీ వరంగల్‌పార్లమెంట్ కోకన్వీనర్ ఇనుగాల యుగేందర్‌రెడ్డి 30మంది క్రీడాకారులకు కబడ్డీ దుస్తులు అందచేశారని కుమార్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, చాగల్లు గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి, ఉపసర్పంచ్ పొన్న రజిత రాజేష్, అసోసియేషన్ చైర్మన్ వై.కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరిగట్టయ్య, మండల ఉపాధనయక్షులు ఇనుగాల గణేష్‌రెడ్డి, మండల కోశాధికారి చింతకింది సుధాకర్ పాల్గొన్నారు.

## బాధితకుటుంబానికి చేయూత

**పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :**

మండలంలోని ఈరవెన్ను గ్రామానికిచెందిన జవ్వాజి కొమురమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబానికి ఆదివారం ఆత్మీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందచేశారు. ఈకార్యక్రమంలో ముస్కు కేశవరామ్, బీరు సోమేశ్వర్, అనుముల మహేందర్, ఏదునూరి మదార్, తొడుసు మల్లేశ్,జక్కుల రాజు, అనంతుల పురుషోత్తం, యారరాజు, బిరు వెంకటేశ్వర్లు, కూస సతీష్ పాల్గొన్నారు.



## పాదయాత్ర ఆంధ్రాలో చేసుకో షర్మిళ..

### -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు4 ప్రభాతవార్త :**




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నారని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జనగామ జిల్లా టీఆర్ఎస్ నాయకులు బెలిదె వెంకన్న అధ్యక్షతన డివిజన్‌కేంద్రంలోని జనగామ జిల్లా టీఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి నివాస ఆవరణలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ద్వారానే మన హక్కులు కాపాడబడుతున్నాయని, నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో పునాదులు లేని పార్టీలను తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచానచరు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన మాటవినని ప్రజా ప్రతినిధులపై ఐటీ, సీబీఐ, ఈడీ దాడులు చేయిస్తూ భయభ్రాంతులకు గురిచేయడం జరుగు తుందన్నారు. ఆనా3డు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఎంతోమంది పోరాటం చేస్తే నాటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడినడ అడ్డుపడి ఎంతోమందిపై కేసులు పెట్టడం జరిగిందన్నారు. ఆనాటి సీఎం జలయజ్ఞం పేరుతో వేలకోట్లుమింగారని విమర్శించారు. ఆనాడు వైఎస్ఆర్, జగన్మోన్‌రెడ్డి, షర్మిళ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్నవారేనని ఇవాల తగదునమ్మ అని షర్మిళ పాదయాత్రలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. షర్మిలకు జగన్మోహన్‌రెడ్డితో విబేదాలు ఉంటే ఆంధ్రాలో పాదయాత్రలు చేయాలిగాని తెలంగాణలో పాదయాత్రలు చేయడం హాస్యాస్పదమన్నారు. తెలంగాణలోపాదయాత్ర చేస్తున్న షర్మిళకు లక్ష్మీపార్వతికి పట్టిన గతే పడుతుందన్నారు. ఆదివారం 36మంది లబ్ధిదారులకు 18లక్షల 18వేల విలువగల చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ రాష్ట్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోనే అత్యధికంగా తన ద్వారా అందించడం జరిగిందని, నెలకు వందమందికి సీఎం ఆర్ఎఫ్ చెక్కులతోపాటు 15మందికి ఎల్ఓసీలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ ప్రజలకు రక్షణ ఉంటుందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇంటింటికి అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పోల సారంగపాణి, మణెమ్మ, యాదగిరి, బాబు, ఎడ్ల వెంకటస్వామి, రజాక్‌యాదవ్, బూర్ల లతాశంకర్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, పాల్గొన్నారు.




## కోనేటిస్వామికి విశిష్ట గ్రామీణ సేవాజ్యోతి అవార్డు

**బచ్చన్నపేట, డిసెంబరు4 ప్రభాతవార్త :**

గ్రేటర్ వరంగల్‌లో తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల పదవ వార్షికోత్సవాల సందర్భంగా తెలుగు వెలుగు సాహితీ వేదిక, పోలోజు మోహన్‌రావు, పోలోజు రాజ్‌కుమార్ ప్రభుత్వ చీఫ్ విపన దాస్యం వినయ్‌భాస్కర్ చేతుల మీదుగా విశిష్ట గ్రామీణ సేవాజ్యోతి ఉత్తమ సర్పంచ్‌గా కోనేటి స్వామిని అవార్డుతో సత్కరించడం జరిగింది. ఈసందర్భంగా స్వామి మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధిలో చేసిన సేవలను గుర్తించి ఉత్తమ సర్పంచ్‌గా ఎంపికచేసినందుకు అలాగే మరింత ఉత్సాహంతో ముందుకెళ్లి గ్రామ అభివృద్ధికోసం కృషిచేస్తానని తెలిపారు.



# రాష్ట్రంలో మళ్ళీ టీఆర్ఎస్ పార్టీదే అధికారం

**మధిర అసెంబ్లీపై ఈసారి గులాబీ జెండా ఎగురుతుంది**

**అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయి**

**టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మధిర నియోజకవర్గ అభివృద్ధి**

**ప్రత్యేక చొరవతో ఎర్రుపాలెం మండల అభివృద్ధి చేసుకుందాం**

*ఎర్రుపాలెం, డిసెంబర్ 4, ప్రభాతవార్త :* ఎర్రుపాలెం మండల టీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం మండల టీఆర్ఎస్ అధ్యక్షులు పంపి సాంబశివరావు అధ్యక్షతన ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పాల్గొని వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని అందుకు రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మళ్ళీ టీఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ



అధ్యక్షుడు తాతా మధుసూదన్, జడ్పీ చైర్మన్, పార్టీ మధిర అసెంబ్లీ ఇన్‌చార్జ్ లింగాల కమల్‌రాజు ఆదివారం పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం నందు జరిగిన మండల పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైతుల శ్రేయస్సు గురించి ఆలోచన చేసిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని రైతుబంధు, రైతుబీమా, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా, పంట కొనుగోలు లాంటి ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు అమలు చేస్తూ రైతన్నలను భరోసా కల్పించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు చేరుతున్నాయని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ వంటి పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్ళకు అండగా మారాయని తెలిపారు. అలానే గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి, పట్టణాల అభివృద్ధి కోసం పట్టణ ప్రగతి అమలు చేస్తూ కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. టీఆర్ఎస్ పార్టీ హయాంలోనే మధిర నియోజకవర్గం అభివృద్ధి జరుగుతోందని, మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీలో కూడా టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. దళితబంధు తెచ్చింది.... ఇస్తుంది.. టీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్‌ని స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో నేడు దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. ఎర్రుపాలెం మండలంపై ప్రత్యేక దృష్టి పెట్టి అభివృద్ధి చేసుకుందామన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని పార్టీ విజయం కోసం అందరూ కలిసి అహర్నిశలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ మాజీ మార్కెట్ చైర్మన్ చాలా రామకృష్ణ, ఎంపీపీ శిరిష జడ్పీటీసీ శీలం కవిత, ఎంపీటీసీలు, సర్పంచులు సొసైటీ చైర్మన్ మండల యువజన అధ్యక్షుడు కొండపాటి సాంబశివరావు, పురుషోత్తరాజు, మొగిలి అప్పారావు, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు మంత్రి పువ్వాడ పర్యటన

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్04:* పినపాక నియోజకవర్గంలో ఈ నెల 5న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పినపాక నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నిఏర్పాట్లు చేశారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి పువ్వాడ అజేయ్‌కుమార్ తొలుత అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో ఉదయం 10:40గంటలకు సైడ్‌డ్రైన్లకు, 11:15గంటలకు అశ్వాపురం పట్టణంలో సైడ్‌డ్రైన్లు, సెంట్రల్ లైటింగ్‌కు శంకుస్థాపనలు నిర్వహించనున్నారు. అనంతరం 11:45గంటలకు మణుగూరు పట్టణంలో శ్రీసాయిదుర్గా లాడ్జిని ప్రారంభించనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మణుగూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఆవరణలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయను న్నారు. 12:15గంటలకు మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. 12 :40గంటలకు అంబేద్కర్ సెంటర్లో ఓప్రైవేటు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:10గంటలకు అశ్వాపురంలో భోజన కార్యక్రమంలో పాల్గొని అక్కడి నుంచి ఖమ్మం తరలివెళ్లనున్నట్లు ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని టీఆర్ఎస్‌పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, అనుబంధ కార్మికసంఘాల నాయకులు, అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# మణుగూరు మున్సిపాలిటీలో చెత్త ఆటోలు మాయం

**-అధికారుల నిర్లక్ష్యమే కారణం అంటున్న స్థానికులు**

*మణుగూరు రూరల్,డిసెంబర్ 04 ప్రభాతవార్త:* భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో అధికారుల,సిబ్బంది నిర్లక్ష్యం వల్ల చెత్త సేకరించే రెండు ట్రాలీ ఆటోలు మాయమైనట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే... మణుగూరు మున్సిపాలిటీకి చెందిన రెండు చెత్త సేకరించే బజాజ్ ట్రాలీ ఆటోలు సుమారు రెండు సంవత్సరాలుగా మండల పరిధిలోని శేషగిరినగర్ మజీద్ ప్రాంతంలో రోడ్డుపక్కనే రిపేరు పేరుతో మున్సిపల్ అధికారులు,సిబ్బంది తమ సొమ్ము కాదులే అని..నిర్లక్ష్యంగా వదిలి వేశారు. అప్పటి నుండి ప్రతి రోజు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఆ దారివెంట వస్తున్నారు..వెళ్తున్నారు కానీ రోడ్డు పక్కనే ఉన్న చెత్త సేకరించే ఆటోలను పట్టించుకోలేదు. కానీ గత రెండు రోజులుగా చెత్త సేకరించే ఆ ట్రాలీ




ఆటోలు కనిపించడం లేదు.(ఒకేసారి రెండు ట్రాలీ ఆటోలను దొంగలు మాయం చేశారా..మున్సిపాలిటీ సిబ్బంది మాయం చేశారా తెలియాల్సి ఉంది )ఇది ఇలా ఉండే ఈ రెండు ట్రాలీ ఆటోలే కాకుండా మున్సిపాలిటీకి చెందిన మరొక చెత్త సేకరించే పెద్ద టాటా ఏసి ట్రాలీ,మణుగూరు సిఐఎస్‌పి సాగర్ సర్వీసింగ్ వద్ద గల ఓ మెకానిక్ షెడ్డులో గత సంవత్సరంగా ఉండటంతో మున్సిపాలిటీకి చెందిన కొంతమంది చేతివాటం ప్రదర్శించి అందులోని భాగాలు ఇంజన్,టైర్లు మొత్తం దొంగ చాటుగా అమ్ముకున్నట్లు తెలుస్తోంది. ఇందులో మణుగూరుకు చెందిన ఓ ప్రముఖ ఆటో మొబైల్ వ్యాపారి హస్తం ఉన్నట్లు సమాచారం. అంతేకాకుండా మణుగూరు మున్సిపాలిటీలో మైనర్ రిపేర్లు వచ్చిన వాహనాలను సైతం పక్కన పెట్టి కాసుల కక్కుర్తితో నూతన వాహనాలను కొనుగోలు చేస్తున్నారని,రిపేరు నెపంతో వాహనాల్లో ఉన్న భాగాలను అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు,ప్రజా సంఘాలు కోరుతున్నారు.

# ప్రభుత్వ డిగ్రీకళాశాలలో వార్షికోత్సవ సంబురాలు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*




భద్రాచలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అభ్యాసకుల కేంద్రంలో ఓపెన్ యూనివర్సిటీ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం వేడుకల నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా అసిస్టెంట్ ప్రొఫెసర్, కోఆర్డినేటర్ వేముల కామేశ్వరరావు హాజరై యూనివర్సిటీ యొక్క లక్ష్యాలు, ఉద్దేశ్యాలు గుర్తు చేస్తూ ఈ అధ్యయన కేంద్రం నుంచి డిగ్రీ సాధించిన విద్యార్థులు కొంత మంది ఉద్యోగాలు పొందారని, విదేశాల్లో కూడా ఒక విద్యార్థి పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తుందని ప్రగతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ ఎన్.విజయకుమారి, వి.శివ, పీ.కళ్యాణి, ఎస్.లక్ష్మణ్, అనిల్, జాక్ ఆర్.ధర్మారావు, కే.సురేందర్, అభ్యాసకుల సిహెచ్.రాధాకృష్ణ, మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్‌భద్రాద్రి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన డా.తెల్లం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*



గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో చేపట్టిన కుండీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. గ్రీన్ భద్రాద్రి వారు గత 11 సంవత్సరాల నుండి మొక్కలు నాటుతూ భద్రాచలాన్ని సుందర భద్రాద్రిగా మార్చడానికి నిరంతరం కృషి చేస్తున్నారని, మొక్కలు నాటటమే కాక వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ సంవత్సరం కుండీలలో మొక్కలు నాటటం ద్వారా భద్రాచలానికి మరింత పచ్చదనాన్ని, మరింత సుదరీకరణ చేయటానికి చేస్తున్న ప్రయత్నానికి మావంతుగా 10 కుండీలు అందిస్తామని, ఈ విధంగా మేము కూడా గ్రీన్ భద్రాద్రి వారి సేవలలో భాగస్వాములవటం చాలా ఆనందంగా ఉందని, మున్ముందు గ్రీన్ భద్రాద్రి వారి సేవలు మరింత విస్తరించాలని వారికి మావంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలియజేశారు.అనంతరం గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ.. ఈ సంవత్సరం మేము నూతనంగా చేపట్టిన కుండీలలో మొక్కల పెంపకం, మిద్దెతోటల పెంపకంపై అవగాహన కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందని అన్నారు.

# అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామంలో జాలారి వీదిలో ఉన్న రామిశెట్టి గురువులు అనే వ్యక్తికి చెందిన పూరిల్లు ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురై ఆదివారం పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పూరి గుడిసెలు మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న వలలు, సామాగ్రి, టీవీ, దుస్తులు అగ్నిప్రమాదంలో పూర్తిగా దగ్ధమయ్యాయి. విద్యుత్ షాట్‌సర్క్యూట్ వల్ల ఈ అగ్నిప్రమాదం సంభవించిందని, చుట్టుపక్కల ప్రజలు భావిస్తున్నారు. ఈ అగ్నిప్రమాదంలో సుమారు రూ.50వేల వరకు ఆస్తినష్టం సంభవించినట్లు అంచనా వేశారు.

# ఓటరు నమోదును తనిఖీ చేసిన కలెక్టర్

## అర్హులైన వారు ఓటర్ నమోదు చేయించుకోవాలి

## వీపీ గౌతమ్



**ఖమ్మం, డిసెంబర్ 4, ప్రభాతవార్త ః**
ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం అమలును జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదివారం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. కలెక్టర్ నగరంలోని జిల్లా విద్యాధికారి, జిల్లా అటవీ అధికారి కార్యాలయాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను సందర్శించి బూత్ స్థాయిల అధికారులు చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 18సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరూ ఓటర్గా తమ పేరును నమోదు చేసుకొనేలా, 17సంవత్సరాలు నిండినవారు ముందస్తు నమోదులు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాల వారీగా అర్హులైన నూతన ఓటర్లను గుర్తించాలని, 18సంవత్సరాలు నిండిన యువతి, యువకులను, దివ్యాంగులను ట్రాన్స్‌జెండర్‌లను ఓటర్లుగా నమోదు చేయలని అన్నారు. అక్టోబర్



1, 2023నాటికి 18సంవత్సరాలు నిండే వారు అంటే, ఇంటర్ 2వ సంవత్సరం, ఆపై చదివేవారిని ముందస్తుగా ధరఖాస్తును ఇవ్వడం కానీ, ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఫామ్-6 ద్వారా నూతన ఓటర్లను నమోదు, ఫామ్ 6 (బి), ఫామ్ 7, ఫామ్ 8 ద్వారా ఓటర్ల జాబితా వివరాలలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడం జరుగుతున్నదని ఆయన వివరించారు. బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్ళి సర్వే ద్వారా ఓటర్ నమోదు చేయాలని, అర్హులైన కొతనత ఓటర్ల పేరు వివరాలతో జాబితా తయారు చేసి, వారందరు నమోదయ్యేలా చూడాలన్నారు. చనిపోయిన వారి వివరాలను సేకరించి జాబితా నుండి తొలగింపుకు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. బూత్ లెవల్ అధికారులు, సూపర్‌వైజర్లు పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా బూత్ స్థాయి అధికారులతో వారి వారి పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నది...? ఎంత మంది కొతనత ఓటర్ల నమోదుకు అవకాశం ఉంది...? ఎంతమంది మరణించిన వారు...? వేరే ప్రాంతానికి షిఫ్ట్ అయినవారు ఉన్నది...? గరుడ యాప్ ఉపయోగిస్తున్నది...? అడిగి తెలుసుకున్నారు. ఇతర పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉనన్న ఓటర్ల జాబితా ఇవ్వాలన్నారు. ఓటరుగా నమోదు చేయాల్సిన వారి జాబితాను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ గొల్లబజార్‌లో ఇంటింటికి వెళ్ళి, ఇంట్లో ఎందరు ఉన్నది..? 17సంవత్సరాలు నిండిన వారు...? కొత్తగా వివాహం అయి వచ్చిన వారు...? ఓటు హక్కు ఎందరికి ఉన్నది...? లేని వారు నమోదు చేసుకున్నది...? లేనిది...? అడిగి తెలుసుకున్నారు. 17సంవత్సరాలు నిండిన వారి నుండి ముందస్తు ధరఖాస్తులు తీసుకోవాలని ఆయన అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కుకు దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ ఎన్ మధుసూదన్, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం అర్బన్ తహాశీల్దార్ శైలజ, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన



**సారపాక ప్రభాతవార్త:**
స్థానిక బ్రిలియంట్ నవోదయ కోచింగ్ వారి ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షకు అనూహ్యస్పందన లభించింది. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు దాదాపు 60 మందికిపైగా పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నవోదయ కోచింగ్ చైర్మన్ బిఎస్ఆర్ మాట్లాడుతూ.. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో చదువుకునే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభను ప్రోత్సహించేందుకు ఈ నవోదయ మోడల్ పరీక్షను నిర్వహించామన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మీరంతా ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తేవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల 7వ తేదీన తెలియజేస్తామని బిఎస్ఆర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ కోచింగ్ చైర్మన్ బిఎస్ఆర్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పార్లమెంట్ భవనానికి బిఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలి



**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**
నూతన పార్లమెంట్ భవనానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పేరు నామకరణం చేయాలని జాతీయ మాల మహానాడు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్టి శ్రీను, జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గం ఇంచార్జ్, మండల అధ్యక్షులు పిల్లి రవివర్మలు అన్నారు. మండలంలోని ఉప్పుసాక గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రెంటాల కృష్ణ, గ్రామ కార్యదర్శిగా గుండమాల కృష్ణ, మండల గౌరవ అధ్యక్షుడిగా దుంపల బక్కయ్య, మండల కార్యదర్శిగా గంజి వెంకన్నలను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దళితులపై దాడులు పెరిగాయని అన్నారు. దళితుల మధ్య చిచ్చు పెట్టేందుకు వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిన దానిని కేంద్ర బిజెపి ప్రభుత్వం భుజాల మీద మోసుకొని వారికి వత్తాసు పలకడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుదామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సచివాలయానికి అంబేద్కర్ పేరు నామకరణం చేయడం శుభ పరిణామం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.రాము, సిహెచ్.బాస్కర్, జి.శ్రీను, డి.నరేందర్, బి.రవికుమార్, ఆర్.శేషు, డి.శ్రీను, సిహెచ్.రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక గాయకులకు ఘంటసాల స్ఫూర్తి ప్రధాత



**పాల్వంచ, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:**
ఔత్సాహిక గాయకులకు ఘంటసాల స్ఫూర్తి ప్రధాత అని వక్తలు కొనియాడారు. ఘంటసాల శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పాల్వంచ పట్టణంలోని కిన్నెరసాని రోడ్డులో ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్‌లో జరిగిన ఘంటసాల వేడుకలలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళా రంగానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని, ఇలాంటి కార్యక్రమాలు మానవ సంబంధాలను పెంపొందించడమే కాకుండా మన సంస్కృతిని, సంప్రదాయాలను భావితరాలకు తెలియజేసే విధంగా మంచి స్ఫూర్తినిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాంపెల్లి కనకేష్, సైదులు, పాకలపాటి రోషయ్య, కొండలరావు, బాషా, ఖాసీం, సారయ్య, శ్రీపాద సత్యనారాయణ, పొదిల సత్యనారాయణ, అన్నామణి పాల్గొన్నారు.

# కోలిండియా స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో ఎస్ఈసీఎల్ జట్టు విజేత

## - కోల్ కంపెనీల్లో క్రీడలకు పెద్ద పీట

## - బహుమతులు అందజేసిన డైరెక్టర్ చంద్రశేఖర్

**కొత్తగూడెం, డిసెంబర్ 4 - ప్రభాతవార్త:**
సింగరేణి కార్పోరేట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో కోలిండియా స్థాయి కంపెనీ ఫుట్‌బాల్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పా, ఓపీ) చంద్రశేఖర్ హాజరయ్యారు. కోలిండియా స్థాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మనమందరం బొగ్గు కుటుంబంలో ఒక భాగమని అన్నారు. కోలిండియా ఒక మహారత్న కంపెనీ అని, 17 శాతం అభివృద్ధితో 700 మిలియన్ల ఉత్పత్తి చేసిందని అన్నారు. సింగరేణి సంస్థ దక్షిణ భారతదేశంలో ఏకైక బొగ్గు కంపెనీ అని, దేశ ప్రగతిలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అన్నారు. మనం రెండు సంవత్సరాలు కోవిడ్‌తో క్రీడలు నిర్వహించుకోలేకపోయామని అన్నారు. కోవిడ్ సమయంలో కూడా మన కార్మికులు, అధికారులు అందరూ కలిసి ఉత్పత్తికి ఎంతగానో తోడ్పడ్డారని అన్నారు. కోల్ కంపెనీల్లో ఉత్పత్తితో పాటు సంక్షేమం, క్రీడలు ఒక భాగం అని అన్నారు. విజేతగా నిలిచిన ఎస్ఈసీఎల్, రన్నర్‌గా నిలిచిన ఈసీఎల్ జట్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జీఎంలు ఆనందరావు, బసవయ్య, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి శేషయ్య, జీఎం సివిల్ రమేష్‌బాబు, డీజీఎం పర్సనల్ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తుకు నిధులు మంజూరు

**- అభివృద్ధి ప్రధాత డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్**

**- జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు**

*మరిపెడ, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిధి గృహంలో ఆయన మాట్లాడుతూ డోర్నకల్ నుండి మహబూబాబాద్‌కు 9/0, 23/2 అర్అండ్‌బి రోడ్డుకు 6.95 లక్షల నిధులు, మహబూబాబాద్ నుండి ఎల్లంపేటకు 12/6, 23/3 రోడ్డుకు 5.32 లక్షలు, గిరిపురం నుండి రాంపురం రోడ్డుకు 7/6, 9/750 1.39 లక్షలు, గొల్లచర్ల నుండి ముల్కలపల్లి 0/0, 2/2, 2/8, 11/6 రోడ్డుకు 4.40 లక్షలు, రేపోని నుండి వయా దాట్ల మీదుగా జూలుబాగుల బిడబ్ల్యూ రోడ్డు వరకు 6.3 కిలోమీటర్ల రోడ్డుకు 2.35 లక్షలు, ఉప్పరిగూడెం నుండి బలపాల 1/6, 6/4 రోడ్డుకు 97 లక్షలు, కుమ్మరికుంట్ల నుండి బీరిశెట్టిగూడెం వరకు ఒక కిలోమీటరు రోడ్డుకు 92 లక్షలు, కుమ్మరికుంట్ల నుండి మహబూబాబాద్ పట్టణానికి 7 కిలోమీటర్ల రోడ్డు వరకు 88 లక్షలు, బిడబ్ల్యూ రోడ్డు కొమ్ములవంచ నుండి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి 4.2 కిలోమీటర్లు 1 కోటి 9 లక్షలు, కురవి నుండి ఇల్లందు క్రాస్ రోడ్డు 8.9 కిలోమీటర్ల రోడ్డుకు 19147744, అప్రోచ్ రోడ్డు నుండి సంకీస 3 కిలోమీటర్ల రోడ్డు వరకు 9054253, అయ్యగారిపల్లి నుండి మన్నెగూడెం వరకు 10 కిలోమీటర్ల రోడ్డుకు 10519080, పెద్ద తండ నుండి మొగిలిచర్ల వరకు 0/915, 6/0 రోడ్డుకు 13218767, మరిపెడ 3 కిలోమీటర్ల రోడ్డుకు 6037020, చిలుకూరు రోడ్డు నుండి వెన్నారం రోడ్డు వరకు 9/950 కిలోమీటర్లకు 15168683, గిరిపురం నుండి రాంపురం రోడ్డుకు 6/4, చింతపల్లి నుండి బాల్నె ధర్మారం 3/4, 3/9 కిలోమీటర్లు, కుమ్మరికుంట్ల నుండి నర్సింహులపేట వయా గున్నెపెల్లి గ్యామా తండ రోడ్డు వరకు 2 కిలోమీటర్ల రోడ్డుకు మొత్తం 7 కోట్ల యాభై లక్షల రూపాయలు నిధులు మంజూరైనాయి. ఈ పనులు త్వరలో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. వీరి వెంట పద్మశాలి మండలాధ్యక్షులు శ్రీనివాస్, వెంకన్న, లతీఫ్, తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ వ్యవస్థ రద్దుకై ముట్టడి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

*కురవి, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వానికి కీలుబొమ్మగా వ్యవహరించే గవర్నర్ వ్యవస్థ రద్దు చేయాలని ఈ నెల 7న రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం



చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధ సంస్థగా వ్యవహరించే గవర్నర్ వ్యవస్థను ప్రతిపక్ష పార్టీల పాలన సాగిస్తున్న రాష్ట్రాలలో బిజెపి నాయకులుగా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచే విధంగా చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో గవర్నర్ వ్యవస్థను రద్దు చేయాలని ఆయన డిమాండు చేశారు. గవర్నర్లు రాజ్యాంగ విలువలను పెంపొందించే విధంగా ఆయా ప్రతిపక్ష పాలనలో ఉన్న రాష్ట్రాలలో బిజెపి అధికారాన్ని చెలాయిస్తూ రాజ్యాంగ పదవిని దుర్వినియోగపరుస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కర్నం రాజన్న, సారయ్య, రమేష్, సత్యం, నాగేశ్వరరావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య సేవలను కొనియాడిన ఆర్యవైశ్యులు

**- ఘనంగా ప్రధమ వర్ధంతి వేడుకలు**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

ఆర్యవైశ్య కుటుంబంలో జన్మించి రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, తమిళనాడు రాష్ట్రానికి గవర్నర్‌గా ఎంతో సేవలు అందించిన గొప్ప వ్యక్తి కొణిజేటి రోశయ్య మన మధ్య లేకపోవటం ఆర్యవైశ్యులకు తీరని లోటని జిల్లా అధ్యక్షులు నాళ్ల లక్ష్మీనర్సింహారావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ప్రధమ వర్ధంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు, అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పట్ల పంపిణీ దాత వేమిశెట్టి కిషోర్ కుమార్, మండలాధ్యక్షులు బోనగిరి గిరిధర్ గుప్తా, పట్టణా ధ్యక్షులు ఇమ్మడి కృష్ణుడు, యువజన సంఘం అధ్యక్షులు రవికుమార్, సంఘ నాయకులు బోనగిరి ప్రసాద్, కిరణ్ కుమార్, జంగాల సదాశివుడు, కొత్త సోమన్న, గెల్లా మురళి, సోమ శ్రీనివాస్, ఇమ్మడి రవి, యువజన సంఘ కోశాధికారి నాళ్ల వేణు, తదితరులు పాల్గొన్నారు.



# పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ సభ్యునిగా దేవేందర్

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

ఇటీవల పిడిఎస్‌యు రాష్ట్ర 22వ మహాసభలను నిజామాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకోగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిని బానోత్ దేవేందర్‌తో పాటు, హరీష్‌లను రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై ఎప్పటికప్పుడు వస్తున్న మార్పులపై స్పందిస్తూ ఉద్యమాలు చేపడతామన్నారు. విద్యార్థులు, యువత ఉద్యమానికి శక్తి ఎంతో అవసరమని కోరారు.



# నేడు దిశ సమావేశం

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

నేడు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పత్తిపాక రోడ్డు ఐఎంఏ హాలులో దిశ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీ, దిశ చైర్మన్ మాలోతు కవిత, కలెక్టర్ కె. శశాంక హాజరవుతున్నారని అందుకు అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉదయం 10:30 ని॥లకు హాజరు కావాలని కోరారు.

# ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకోవాలి

*మహబూబాబాద్, డిసెంబర్ 04, ప్రభాతవార్త:*

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 9, 14, 21, 28 తేదీలలో దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ కొరకు ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సన్యాసయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రకటించిన తేదీలలో సదరం క్యాంపుల ద్వారా ఇచ్చే పత్రాలను తీసుకొని జిల్లా ఏరియా ఆసుపత్రిలో సమర్పించాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఘనంగా మాజీ సియం రోశయ్య వర్ధంతి

*ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్*

మాజీ సియం రోశయ్య ప్రథమ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో అదివారం పట్టణంలో ఘనంగా జరిపారు. రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లులు అర్పించారు. అనంతరం టిపిసిసి అధికార ప్రతినిది బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో జరిగిన వర్ధంతి సభలో మాజీ జడ్‌పిటిసి సభ్యులు జిన్నారెడ్డివెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోశయ్యచేసిన సేవలను కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రముఖ్యమంత్రిగా, అర్థిక శాఖతో పాటు పలు పదవులకు వన్నెతెచ్చాడని 18సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి చరిత్ర సృష్టించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండి హరుణ్ ,ఎస్టీసెల్ రాష్ట్రకార్యదర్శి వెంకట్‌నాయక్, ఐఎన్‌టియుసి జిల్లాఅద్యక్షులు వెన్నమల్లవెంక టస్వామి ,వార్డుకౌన్సిలర్ భూక్యాశ్రీను, ఎన్ఎస్‌యుఐ జిల్లాఅద్యక్షులు రియాజ్, ఓబిసి జిల్లా ఉపాద్యక్షులు చెన్నసాతారాములు, ఓబిసి పట్టణ అద్యక్షుడు వీరభద్రం, ఓబిసి మండలఅద్యక్షుడు ఎల్లయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# పద్మశాలీ అత్మీయ సమ్మేళనం

*బయ్యారం డిసెంబరు 4 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో అదివారం పద్మశాలీ అత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ హరిసింగ్ నాయక్, టిఅర్ఎస్ అద్యక్షులు మండల వైస్‌యంపిపి తాతాగణేష్, యంపిటిసి తిరుమల శైలజారెడ్డి, మహబూబాబాద్ జిల్లా గౌరవ అద్యక్షులు గద్దెరవి, అద్యక్షులు వేముల వెంకన్న సెక్రటరీ అలవాల రామక్రిష్ణ తదితరలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా హరిసింగ్ మాట్లాడుతూ పద్మశాలీలను అన్నివిదాలుగా అదు కుంటామని సియం కెసిఅర్ అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పేదల జీవితాలలో వెలుగు నింపుతున్నాడని ఈ నియోజకవర్గంలో పద్మశాలీలకు ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించ వచ్చునని అన్నారు. మండల కేంద్రంలో బారిస్థాయిలో అత్మీయ సమ్మేళన కార్యక్రమం కొనసాగించిన పద్మశాలీలకు ఒక్క అదికారపార్టీ ప్రజాప్రతినిదులే కనపడ్డారు తప్ప ప్రతిపక్షాలకు చెందిన ప్రజాప్రతినిదులను విస్మరించారు .దీంతో పద్మశాలీలు కావాలనే అదికార పార్టీ నేతలను పిలిచి ప్రతిపక్ష నేతలను గాని, ప్రజా ప్రతినిదులను పిలవక పోవడంలోని అంతర్యం ఏమిటో మరి .

# చిన్నారిని సత్కరించిన బండి సంజయ్

*నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :*

5వ రోజు ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా ఆదివారం రోజు చిట్యాలలో నిర్మల్ పట్టణానికి చెందిన శివరామకృష్ణ సోనీ దంపతుల కుమార్తె చిన్నారి బి.శాన్వికని బీజేపీ స్టేట్ చీఫ్, ఎంపీ బండి సంజయ్ సత్కరించారు. భైంసా నుంచి 5వ ప్రజాసంగ్రామ యాత్ర కొనసాగించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ ఆదివారం ఉదయం చిట్యాల గ్రామంకు చేరుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నిర్మల్ పట్టణానికి చెందిన చిన్నారి అన్ని రంగాల్లో ముందు ఉండడంతో చురుకైన విద్యార్థి కావడంతో ముచ్చటించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చిన్నారిని శాలువతో సత్కరించి దగ్గరకు తీసుకోవడం జరిగింది.

# పారదర్శకంగా ఇళ్లు పంపిణీ

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*



డబుల్‌బెడ్రూంల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక చేసినట్లు తెరాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సర్పంచి గొర్రె కరుణ అన్నారు. వీర్నపల్లి మండలం గర్జనపల్లిలో లబ్ధిదారులకు మంజూరైన రెండు పడకల ఇళ్ల నిర్మాణానికి ఆదివారం భూమిపూజ చేశారు. అనంతరం ఎన్నారై రాధారపు సత్యం సమకూర్చిన 16 దుప్పులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ హేమ, తెరాస మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు రవి, శ్రీనివాస్, రంజిత్, నలిమెటి చంద్రం, మల్లేశం, ఆనందం, భాస్కర్, తిరుపతి, సుధీర్, తిరుపతిరెడ్డి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆలయంలో కలెక్టర్ పూజలు

*ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :*

జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సందర్శించారు. ఆదివారం పెద్దవాగు సమీపంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో కలెక్టర్ అయ్యప్ప మాల ధరించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుడు నాగేశ్వర్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి ప్రవచనాలు చదివి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మల్లేష్, కిషన్, విశాల్, ఆశీష్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడికి జాతీయ పురస్కారం

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

మండలంలోని అయోధ్యాపురం ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ పులుసం సాంబయ్య తెలుగు వెలుగు సాహితీ వేదిక వారి జాతీయ పురస్కారాన్ని అందుకున్నాడు. ఈమేరకు ఆదివారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్, తెలుగువెలుగు సాహితివేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వలబోజు మోహన్‌రావుల చేతుల మీదుగా సాంబయ్య ఈ పురస్కారాన్ని అందుకున్నాడు. ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పలు సమాజిక కార్యక్రమాల్లో పాల్గొంటున్న సాంబయ్య పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కలిగించే అనేక కార్యక్రమాలు నిర్వహించారు. వన ప్రేమి అవార్డును స్వంతం చేసుకున్న సాంబయ్య గతంలో పలు అవార్డులు కూడా పొందాడు. కాగా తెలుగు వెలుగు సాహితివేదిక పదవ వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన పురస్కార ప్రధానోత్స వాలకు సాంబయ్యను పర్యావరణ పరిరక్షణ రంగంలో ఎన్విరాన్మెంటల్ యాక్టివిస్ట్ పురస్కారానికి ఎంపిక చేసారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్ర మంలో ఆ సంస్త ఎపి అధ్యక్షుడు అప్పనపల్లి భాస్కరాచారి కూడా పాల్గొన్నారు.



## దివ్యాంగులు ఉన్నతంగా ఎదగాలి

*కొత్తగూడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త*

దివ్యాంగులు ఉన్నతంగా ఎదగాలని తొలిమెట్టు నోడల్ ఆధికారి గుమ్మడి లక్ష్మినారాయణ అన్నారు. మండల కేంద్రంలోని బూరుగు గుంపు ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రపంచదివ్యాంగుల దినోత్సవం సంధర్భంగా ఆయన మాట్లాడుత దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న ప్రత్యేక సదుపాయాలను వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. అంగవైకల్యంతో బాధ పడుతున్న రూపాదేవి ఆనే విద్యార్థినికి వీల్ చైర్‌ని మండల నోడల్ అధికారి చేతులమీదుగా అందించారు. యూపీఎస్ పాఠశాల ప్రదానోపాధ్యాయులు వాసం పాపయ్య, కుంజ అరుణల ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగుల విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కీర్తిప్రియ, జమున, బిట్ల శ్రీనివాస్, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## గంగారంలో రోషయ్య వర్ధంతి

*గంగారం, డిసెంబర్ 5, ప్రభాతవార్త*



దివంగత ఉమ్మడి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య ప్రథమ వర్ధంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గంగారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈమేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రోషయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయా రాష్ట్రాల ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం మండల అధ్యక్షుడు మాల కనకయ్య, ఉపాధ్యక్షుడు క్రిష్ణ, కార్యదర్శి ప్రతాపని వెంకటేశ్వర్లు, యూత్ అధ్యక్షుడు దోసపాటి పవన్‌కుమార్, సంపత్, భద్రయ్య, సర్వేశ్వర్, పవన్‌రాజ్, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

## రైతుల హక్కుల కొరకు ఎఐకెఎంఎస్ పోరాటాలు

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

రైతులు, రైతు కూలీల హక్కుల కొరకు ఎఐకెఎంఎస్ నిరంతర పోరాటాలు చేస్తున్నదని ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు పెనక వెంకన్న అన్నారు.



గూడూరులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు, రైతు కూలీలల సమస్యలపై గత అనేక సంవత్సరాలుగా క్రీయాశీలక పోరాటాలు నిర్వహించి విజయం సాధించిన చరిత్ర సంఘానికి ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నాయన్నారు. భవిశ్యత్ పోరాటాల రూపకల్పనకు జిల్లాలోని తొర్రూర్‌లో ఈనెల 15న నిర్వహిస్తున్న జిల్లా నిర్మాణ కౌన్సిల్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కౌన్సిల్‌సభ వాల్ పోస్లర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ ప్రతినిధులు జగత్‌రెడ్డి, సమ్మయ్య, ఉపేంద్రాచారి, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

## సోమన్న ఆలయంలో గీత జయంతికి పూజలు

*పాలకుర్తి, డిసెంబరు4 ప్రభాతవార్త :*

పాలకుర్తిలోని శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భగవద్గీత



ఆవిర్భవించిన మార్గశిర శుక్ల ఏకాదశిని పురస్కరించుకుని ఆదివారం గీతా జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించి భగవద్గీత పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

*గూడూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన గుడిసె సతీష్ (35) ఆదివారం మృతి చెందాడు. కేసముద్రం మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయానికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డు వద్ద సతీష్ ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ట్రాక్టర్ ఢీకొట్టిన క్రమంలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడని, చికిత్సకై ఆసు ప్రతికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడని కేసముద్రం ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## సమాజ సేవలో ముందు వరుసలో అవోపా

### -- మున్సిపల్ చైర్మన్, అవోపా రాష్ట్ర అధ్యక్షులు

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఎప్పుడు సమాజ సేవలో అవోపా ముందు వరుసలో ఉంటుందని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, అవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ అన్నారు. అవోపా జమ్మికుంట నూతన భవన ప్రారంభోత్సవం రాష్ట్ర అవోపా అధ్యక్షులు మలిపెద్ది శంకర్ చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, విశిష్ట అతిధులుగా జోన్ చైర్మన్ డా. జంధ్యం మధుకర్, జిల్లా అవోపా అధ్యక్షులు పివి రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.... ఆర్యవైశ్యులు సమాజ సేవలో ముందంజలో ఉంటారని, జమ్మికుంట అవోపా వివిధ సమాజ సేవలో ఎల్లప్పుడు ముందుంటుందని, అలాగే భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలు చేసి సమాజానికి ఆదర్శంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ మాట్లాడుతూ... ఆర్యవైశ్యులు అవోపా, వాసవీ క్లబ్ ఎల్లప్పుడు వివిధ సమాజ సేవలో ముందుంటాయని అందరూ కలిసికట్టుగా పేద ఆర్యవైశ్యులు చదువు నిమిత్తం ఆర్థిక ఇతర రంగాలలో సేవ చేయడానికి వారి అభివృద్ధికి ముందుకు రావాలని, ఆర్యవైశ్యులు అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కెఆర్‌వి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి బాదం సురేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి కొండ్లే నగేష్, జిల్లా కార్యవర్గం జమ్మికుంట కార్యవర్గం పాల్గొన్నారు.

## కెజిబివిల్లో నియామకాలకు ధరఖాస్తులు

*గూడూరు/గంగారం, డిసెంబర్ 4, ప్రభాతవార్త*

గూడూరు, గంగారం మండలాల్లో నిర్వహిస్తున్న కస్తూర్బా గిరిజన బాలికల గురుకులాల్లో తాత్కాలిక ప్రాతిపదికన స్కావెంజర్లు, అసిస్టెంట్ కుక్‌ల ఉద్యోగాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎమ్మీఓ శ్రీదేవి తెలిపారు. గూడూరు మండలంలోని బ్రాహ్మణపల్లిలో నిర్వహిస్తున్న కస్తూర్బా విద్యాలయంలో స్వీపర్/స్కావెంజర్ పోస్టుకు (ఒకటి), గంగారం కెజిబివిలో ఒక స్కావెంజర్‌తో పాటు ముగ్గురు అసిస్టెంట్ కుక్‌ల నియామకాలకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు తమ ధరఖాస్తులను ఈనెల 6న సాయంత్రం 4 గంటల లోపు కొత్తగూడ, గూడూరు ఎమ్మార్సీ కార్యాలయాల్లో అందజేయాలని ఎమ్మీఓ కోరారు.

## తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొట్టడం దారుణం

*మల్యాల, ప్రభాత వార్త:*

ఢిల్లీ లిక్కర్ కేసులో సిబిఐ విచారణ నోటీసులు అందుకున్న ఎమ్మెల్సీ కవిత యావత్ తెలంగాణ మహిళ లోకం సిగ్గుపడే విధంగా ఉన్నప్పటికి, తెలంగాణ ఆత్మగౌరవం అంటూ, ప్రజలను తెలంగాణ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టే విధానం అవలంభిస్తున్నారని ఆదివారం మల్యాల మండల బిజెపి మహిళా మోర్చా నాయకులు విమర్శించారు.

## ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

*జఫర్‌గడ్, డిసెంబరు4 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతీ గడపగడపకు తీసుకవెళ్లాలని వైస్ ఎంపీపీ కొడారి కనయ్య అన్నారు. మండలంలోని హిమ్మత్‌నగర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఎమ్మెల్యేరాజయ్య ఆదేశానుసారం గ్రామశాఖ అధ్యక్షులు నీరటి యాకయ్య, ఎర్ర నరేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించగా సమావేశాలకు ముఖ్య అతిథిగా వైస్ ఎంపీపీ కనకయ్య హాజరై మాట్లాడుతూ తెరాస పార్టీ పటిష్టతకోసం నాయకులు కార్యకర్తలు అంకితభావంతో కృషిచేయాలని కోరారు. ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లుతూ పార్టీ వైభవంకోసం ప్రతీ కార్యకర్త పాటుపడాలని సూచించారు. ఐదవసారి ఎమ్మెల్యే రాజన్న అత్యధిక మెజార్టీతో గెలిపించుటకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. గ్రామాల్లో బూత్ ఇన్‌చార్జిలను నియమించడం జరిగిందన్నారు. మండలకేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఎంపీపీ రడపాక సుదర్శన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు, ఎంపీటీసీ యారా నీలమ్మ సోమిరెడినడ, సర్పంచ్‌లు తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతినాగరాజు, మార్కెట్ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# పరిపాలనా సౌలభ్యం కొరకే కొత్త మండలాల ఏర్పాటు

## ఇనుగర్తి మండలాన్ని అధికారికంగా ప్రారంభించిన మంత్రులు



**గూడూరు/కేసముద్రం, ప్రభాతవార్త:** పరిపాలనా సౌలభ్యం కొరకే రాష్ట్రంలో కొత్త జిల్లాలు, మండలాల ఏర్పాటు జరుగుతున్నదని రాష్ట్ర మంత్రులు యెర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్‌లు అన్నారు. కేసముద్రం మండలంలోని ఇనుగుర్తిని కొత్తగా మండలంగా ఏర్పాటు చేసిన క్రమంలో ఆదివారం అధికారికంగా ప్రకటిస్తూ అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన తహసిల్ కార్యాలయాన్ని మహబూబాబాద్ ఎంపి కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, రాజ్యసభ సభ్యుడు ఒద్దిరాజు రవిచంద్రలతో కలిసి మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాదడుతూ ఈ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నేటితో నెరవేరిందని, మండలం ఏర్పాటు కొరకు చూపిన స్ఫూర్తిని అభివృద్ధి దిశగా కూడా చూపాలని, మండలాని న్ని దత్తత తీసుకొని అన్నిరకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. సిఎం కెసిఆర్ అండదండలతో రాష్ట్రంలోని అన్ని మండలాలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నాయన్నారు. జిల్లాలో 18వ మండలంగా ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని 3146 తండాలను పంచాయతీలుగా అభివృద్ధి పరచిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. జిల్లా కేంద్రంలో రూ.62 కోట్ల వ్యయంతో కలెక్టరేట్ సముదాయం, రూ. 560 కోట్లతో మెడికల్ కళాశాల భవన సముదాయం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఒకప్పుడు చుక్క నీరు లేని ఇనుగుర్తి ప్రాంతంలో నేడు చెరువులన్నీ జలకళతో ఉన్నాయన్నారు. రైతుబంధు కింద రూ.8 కోట్లు ఇనుగుర్తికి ఇవ్వడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలకు స్థలాన్ని సమకూర్చేందుకు రాజ్యసభ సభ్యుడు రవిచంద్ర సహకరించాలన్నారు. ఇదిలా ఉండగా రాముతండా, చంద్రుతండా, రాంసింగ్‌తండాలను ఇనుగుర్తి మండలంలో కలపాలని ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈ సందర్భంగా మంత్రులను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డెవిడ్, ఆర్డీఓ కొమురయ్యలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి రద్దు



**మహబూబాబాద్,ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాలలో ఉన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకోవడం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని అనివార్య కారణాలచేత రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. శశాంక ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందుకు ప్రజలు నేడు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కోరారు.

# శ్రీగోదా సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో

## రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** జనగామ మండలంలోని ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో ఆదివారం నాడు శ్రీ గోదాసమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. దేవస్థానం ట్రస్టు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం ఐఏఎస్ ఈ కార్యక్రమాలకు సారథ్యం వహించఆరు. ఉదయం వేదశాస్త్రుత్వంగా ఆరంభమైన ఈ బ్రహ్మోత్సవ వేడుకలు సుదర్శన హోమం, కళ్యాణ మహోత్సవం, శ్రీచక్రస్నానం కార్యకమాలతో ముగిసాయి. ఈ బ్రహ్మోత్సవాలలో దేవస్థానం ప్రత్యేక ఆహ్వానం మేరకు బీసీ కమిషన్ చైరమన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన పూజక్రతువుల మాదిరిగా ఇక్కడ అర్చక స్వాములు నిర్వహించడం చాలా గొప్పగా ఉన్నదన్నారు. మంచి భక్తిభావంతో బుర్ర వెంకటేశం ఐఏఎస్ తన స్వస్థలమైన ఓబుల్‌కేశ్వాపూర్ గ్రామంలో నిర్మించిన ఈ దేవాలయం రానున్న రోజుల్లో గొప్పగా వర్ధిల్లుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. ఆదివారం జరిగిన ఈ బ్రహ్మోత్స వేడుకలో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు సిహెచ్.ఉపేంద్ర, రాష్ట్ర బీసీ స్టడీ సరినకల్ డైరెక్టర్ అలక్‌కుమార్, గురుకుల పాఠశాల సొసైటీ కార్యదర్శి మల్లయ్యబట్టు, కార్పోరేషన్ ఎండి బాలచారి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిదులు, స్థానిక ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

# అంగన్వాడీలో మాయాజాలం

## ఆ అధికారికి చేతివాటం ఇస్తే చాలు విధులకు పోనక్కర్లేదు

## సిబ్బందికి నెలవారి వేతనాలు మంజూరు




**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త:** ప్రభుత్వం గర్భిణీ, బాలింత, చిన్నపిల్లలకు ప్రతి నెల అంగన్వాడీ కేంద్రాల ద్వారా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే సదుద్దేశ్యంతో బియ్యం, పప్పు, ఆకు కూరలు, గుడ్లు, ఇతర వంట సామాగ్రిని సరఫరా చేస్తుంది. ఇదిలా ఉండగా అంగన్వాడీ కేంద్రాలలో అందించాల్సి న పౌష్టికాహారం సక్రమంగా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ఆయాతో పాటు అంగన్వాడీ టీచర్ బాధ్యత తీసుకొని రోజువారిగా ప్రభుత్వం ద్వారా వచ్చే పౌష్టికాహార సామాగ్రిని ఇవ్వకుండా ఒక్కొక్క అంగన్వాడీ కేంద్రాలలో కొంతమంది టీచర్లు ఆయాల సహకారంతో దారి మల్లిస్తున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఇలాంటి పొరపాట్లు జరిగినప్పుడు బాధ్యతగా తప్పు చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోకుండా వారిచ్చే ముడుపులకు ఆశపడి వారిని కాపాడే ఆ అధికారి ఎవరనే అనుమానాలు స్వయంగా అంగన్వాడీ సెంటర్లలో పనిచేస్తున్న కొంతమంది సిబ్బందితో పాటు గర్భిణీ, బాలింత, చిన్నపిల్లల కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో ముఖ్యంగా మహబూబాబాద్ ప్రాజెక్టు పరిధిలోనే బయ్యారం మండలం కొత్తపేట గ్రామంలో 2నెంబరు అంగన్వాడీ సెంటర్లో పనిచేస్తున్న ఆయా ఆరోగ్యం సహకరించకపోతే ఆమెకు బదులు కుటుంబీకులు ఆ కేంద్రంలో పనిచేస్తున్నారు. అయితే గత కొన్ని నెలల నుండి పని చేస్తున్న ఆమె పేరుతో జీతం మంజూరు చేయకుండా మరో వ్యక్తి పేరు మీద మంజూరు చేయడంతో అక్కడ ఘర్షణ వాతావారణం కూడా నెలకొంది. అంతేకాదు అదే కేంద్రంలో పూర్తి స్థాయి విచారణ చేస్తే అనేక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయని చర్చించుకుంటున్నారు. ఇటీవల మహబూబాబాద్ మండలంలోని ఓ అంగన్వాడీ సెంటర్లో గ్రామస్తులకు, సిబ్బందులకు మధ్య కొన్ని విషయాల పట్ల ఘర్షణ వాతావారణం నెలకొనగా అక్కడ కూడా ఆ అధికారి కొంత చేతివాటం చూపించగా నెలవారీ వేతనం మంజూరు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా ముఖ్యంగా ప్రాజెక్టు పరిధిలోని ఆయా, అంగన్వాడీ టీచర్ల ఇంటి వద్ద ఏదైనా శుభకార్యం జరిగితే ఆ అధికారికి వస్త్రాలతో పాటు కొంత నగదు కూడా ఇస్తున్నారనే ప్రచారం ఉన్నది. అలాగే ఏదో ఒక అంగన్వాడీ సెంటర్‌కు తనిఖీ చేయాలంటే కనీసం సూపర్వైజర్లకు ముందస్తు సమాచారం ఇవ్వకుండా స్వయంగా తనిఖీలు నిర్వహిస్తున్నారనే చర్చ జరుగుతుంది. ఆ అధికారికి ప్రభుత్వం ప్రత్యేక వాహనాన్ని కూడా ఏర్పాటుచేసింది. ఆ వాహనాలలో ఒక్కొక్క సారి వెళ్లకుండా ప్రైవేట్ వాహనాలలో వెళ్లి అంన్వాడీ సెంటర్లను తనిఖీలు చేస్తుంటారు. ప్రతి నెల వాహనం ఖర్చు కింద ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే నిధులను తన స్వంత వాహనానికి ఉపయోగించుకుంటున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అంతేకాదు ఆ అధికారిపై గతంలో కూడా జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలనే ఆ అధికారి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఎవరైనా కొన్ని విషయాలపై అడిగితే వారిపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలాంటి ప్రశ్నలు తన వద్ద చెల్లవని బదులిస్తారని మోసపోయిన కొంతమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అంగన్వాడీలో జరిగే అవకతవకలపై విచారణ చేపడతాం

జిల్లా మహిళా, శిశు, సంక్షేమ శాఖాధికారి నర్మద మహబూబాబాద్ ప్రాజెక్టు పరిధిలో వివిధ అంగన్వాడీ కేంద్రాలలో జరిగే అనేక సంఘటనలపై పూర్తి స్థాయి విచారణ చేపడతాం. ఎవరైనా నగదు రూపంలో చేతివాటం చూపించినట్లు విచారణలో తేలితే చర్యలు తీసుకుంటూమన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినా, అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు రోజువారి ఇచ్చే పౌష్టికాహారాన్ని సక్రమంగా ఇవ్వకపోయిన, విధుల విషయంలో సమయ పాలన పాటించకపోయిన చర్యలు తీసుకుంటాం.

# టీం వర్క్‌తో ముందుకు వెళ్దాం

**వరంగల్ క్రైమ్,డిసెబంర్ 04, ప్రభాతవార్త :** కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీసుల టీమ్ వర్క్ తోముందుకు వెళ్లి చక్కని ఫలితాలను అందిద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి. రంగనాథ్ అన్నారు. కమాషనర్‌గా భాధ్యతలు స్వీకరించిన అనంతరం అదివారం కమిషనరెట్ కార్యాలయంలో విధులు నిర్వహించే వివిధ పోలీస్ విభాగాలను క్షేత్ర స్దాయిలో పరిశీలించారు. ఇందులో భాంగగా పోలీస్ కమిషరెట్ కార్యలయంలోని ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంతో పాటు హోంగార్డ్ యం టి కామాండ్ కంట్రల్ బాంబ్ డిస్పోజల్ విభాగం సిసిఆర్బి ట్రాఫిక్ కౌన్సిలింగ్ సెంటర్ కంట్రోల్ రూం డాగ్ ప్కాడ్ ఆర్.ఐ కన్స్యాయర్ స్టోర్స్ స్పెషల్ బ్రాంచ్ వైద్యశాలతో పాటు డిసిపిలు అదనపు డిసిపిలు ఇతర పోలీస్ అధికారులభవానాన్ని అధికారులతో కలిసి పరిశిలించారు.సిబ్బంది కి ఎలాంటి ఏదైనా సమస్య ఉంటే ఎప్పూడైనా తనను కలుసుకోవచ్చని లేదా సంక్షిప్త మేసేజ్ ద్వారా కూడా తమ సమస్యను తెలియజేసుకోవచ్చని. ముఖ్యంగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని అతిక్రమిస్తే సహించేది లేదని అన్నారు. ఈ తనీఖీల్లో ఏఆర్ అదనపు డిసిపిలు సంజీవ్ సురేష్ కుమార్ ఎసిపిలు నాగయ్య అపంతయ్య సురేందర్ స్పెషల్ బ్రాంచ్ ఎసిపి తిరుమల్ ఆర్.ఐలు నగేష్ భాస్కర్ చంద్రశేఖర్ సంబంధితవిబాగాలకు చెందిన ఇంచార్జిలు పిబ్బంది పాల్గోన్నారు.



# బొడ్రాయి పునః ప్రతిష్ఠ మహాత్సోవాలలో పాల్గొన్న మంత్రి



**కొడకండ్ల, డిసెంబరు4 ప్రభాతవార్త :** రేగుల గ్రామంలో బొడ్రాయి పునః ప్రతిష్ట మహోత్సవాలలో రాష్ట్రపంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పూజారులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలోని పండుగలకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం అన్నిరంగాలలో అభివృద్ధి చెందుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, రాష్ట్ర ఈజీఎస్ కౌన్సిల్ సభ్యులు అందె యాకయ్య, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, స్థానిక సర్పంచ్ కల్సాని వెంకటరెడినడ, ఎంపీటీసీ లక్ష్మిసోమారెడ్డి, దేవస్థానం డైరెక్టర్ కె.ఉప్పల్‌రెడినడ, మండల సీనియర్ నాయకులు పాల్గొన్నారు.